# ప్రజాశక్తి

ఆదివారం 22 డిసెంబర్ 2024

8 పేజీలు




విశాఖపట్నం



అనకాపల్లి

# ఎరుపెక్కిన నర్సీపట్నం



బహిరంగ సభలో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు

- ఘనంగా సిపిఎం అనకాపల్లి జిల్లా మహాసభ ప్రారంభం
- పట్టణంలో భారీ ర్యాలీ, బహిరంగ సభ
- ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు
- ఆలోచింపజేసిన నాయకుల ప్రసంగాలు

ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి, నర్సీపట్నం టౌన్ విలేకరి

**నర్సీపట్నం శనివారం ఎరుపెక్కింది. ఎక్కడ చూసినా ఎర్రజెండాల రెపరెపలే.. కామ్రేడ్ల ఉద్యమ నినాదాలే. సిపిఎం అనకాపల్లి జిల్లా 24వ మహాసభ శనివారం నర్సీపట్నం వేదికగా ఘనంగా ప్రారంభమవడంతో అంతటా ఎర్రజెండా గురించే ప్రజలు మాట్లాడుకోవడం కనిపించింది. జిల్లా నలుమూలల నుంచి సిపిఎం కార్యకర్తలు, సానుభూతిపరులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పట్టణంలో భారీ ర్యాలీ చేపట్టగా ప్రజలు, కార్మికులు వారితో కలిసి నడిచారు. అనంతరం జరిగిన బహిరంగ సభ అందరినీ ఆలోచింపజేసింది. నాయకుల ప్రసంగాలు ఆకట్టుకున్నాయి.**

సిపిఎం జిల్లా మహాసభ నేపథ్యంలో తొలుత స్థానిక ఎల్ఐసి కార్యాలయం నుండి ర్యాలీ ప్రారంభమైంది. మెయిన్ రోడ్డు, కృష్ణాబజార్ మీదుగా పట్టణమంతా సాగుతూ అబిద్ సెంటర్‌కు అది చేరుకుంది. ర్యాలీలో యువత ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. డప్పుల దరువులు, కోలాటం, థింసా నృత్యాలతో ఈ ర్యాలీ ఉత్తేజంగా సాగింది. ప్రజా, కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను పాలకులు విడనాడాలంటూ ర్యాలీలో పాల్గొన్న వారంతా పెద్దపెట్టున నినదించారు. అల్లూరి సీతారామరాజు వేషధారణలో ఓ వ్యక్తి విల్లు ఎక్కి పెట్టి నడుస్తుంటే నాటి మన్యం పోరాట స్మృతులు కళ్లముందుకదలాడాయి. ఆ వ్యక్తితో ఫొటోలు దిగేందుకు పలువురు మిగతా 2లో..



నర్సీపట్నంలో సాగుతున్న భారీ ర్యాలీ



కోలాటంతో ఆకట్టుకున్న కళాకారులు

## పోర్టు హాస్పిటల్ టెండర్లకొస్తే అడ్డుకుంటాం

వార్త 4లో..

## అల్పపీడన వర్షాలతో అపార నష్టం

వార్త 5లో..

## అధికార దాహంతో రాజకీయ పరుగులు

వార్త 2లో..



ఎన్నిక ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న పాత్రునాయుడు

# ప్రాజెక్టు కమిటీలు ఏకగ్రీవం

**నాలుగు చోట్లా టిడిపి మద్దతుదారులే ఎన్నిక**
**ముగిసిన సాగునీటి సంఘం ఎన్నికలు**

ప్రజాశక్తి - అనకాపల్లి ప్రతినిధి

జిల్లాలో సాగునీటి వినియోగదారుల సంఘ ఎన్నికల ప్రక్రియ ముగిసింది. శనివారం జరిగిన నాలుగు ప్రాజెక్టు కమిటీల ఎన్నికల్లో అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా టిడిపి మద్దతుదారులే ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మొత్తంగా చూసుకుంటే ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు, నీటి వినియోగదారుల సంఘాలు, డిస్ట్రిబ్యూటరీ కమిటీల మిగతా 2లో..

## కనీస వేతనం చెల్లించాలి

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : జిల్లాలో సఫాయి కర్మచారి (పారిశుధ్య కార్మికులు)లకు కార్మిక చట్టాల ప్రకారం కనీస వేతనం చెల్లించాలని జాతీయ సఫాయి కర్మచారి కమిషన్ సభ్యులు డాక్టర్ పిపి.వావా అన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సఫాయి కర్మచారుల సామాజిక, ఆర్థిక, విద్యా స్థితిగతులను అధ్యయనం చేసి వారు సమాజంలో గౌరవంగా జీవించే అవకాశం కల్పించాలన్నారు. సఫాయి కర్మచారిలకు ప్రభుత్వ పథకాలను అమలు చేయాలని, వారికి బ్యాంకు రుణాలు మంజూరు చేయాలని ఆదేశించారు. బ్యాంకు రుణాలకు ఎటువంటి ష్యూరిటీలూ అవసరం లేదని అన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాల్లో, సేవా రంగంలో అనేక అవకాశాలను కల్పించవచ్చని చెప్పారు. జాతీయ సఫాయి కర్మచారి ఆర్థిక అభివృద్ధి సంస్థ ద్వారా రుణాలు మంజూరు చేస్తామన్నారు. వారి కుటుంబ సభ్యులకు వివిధ రంగాల్లో శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. సఫారీ కర్మచారి ప్రమాదవశాత్తు మిగతా 2లో..



తీరం కోతకు గురవడంతో నేలకొరిగిన కొబ్బరి చెట్లు

# పలుచోట్ల తీరం కోత

**మూడు రోజులుగా కురుస్తున్న వర్షానికి విశాఖ సముద్ర తీరం పలుచోట్ల కోతకు గురైంది. అటు భీమిలి నుంచి ఇటు ఆర్‌కె బీచ్ వరకూ పలుచోట్ల రక్షణ గోడలు దెబ్బతిన్నాయి. తీరం వెంబడి చెట్లు నేలకొరిగాయి. శనివారమూ విశాఖ, అనకాపల్లి జిల్లాల్లో పలుచోట్ల మోస్తరు వర్షం కురిసింది.**

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్

## మొదటి పేజీ తరువాయి..

### ప్రాజెక్టు కమిటీలు ఏకగ్రీవం

ఎన్నికల్లో టిడిపి మద్దతుదారుల హవా కనిపించింది. శనివారం ఒక మేజర్ నీటి ప్రాజెక్ట్, మూడు మధ్య తరహా నీటి ప్రాజెక్టులకు జరిగిన ఎన్నికల్లో టిడిపి మద్దతుదారులు గెలుపొందగా వారిని పలువురు అభినందించారు. మేజర్ ప్రాజెక్టు అయిన తాండవ కమిటీ అధ్యక్షులుగా కరక సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా మేదపురెడ్డి జోగిబాబు, రైవాడ ప్రాజెక్ట్ అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా పోతల పాత్రునాయుడు, బొడ్డు ఉమాదేవి, కోనాం ప్రాజెక్ట్ అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా పోతల చినం నాయుడు, కొట్యాడ చినం నాయుడు, పెద్దేరు ప్రాజెక్ట్ అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా అద్దేపల్లి జగ్గారావు, ఆర్లె గోవిందరాజు ఎన్నికయ్యారు.

### కనీస వేతనం చెల్లించాలి

మరణించినప్పుడు తక్షణం కుటుంబ సభ్యులకు ఉద్యోగం కల్పించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్, జివిఎంసి కమిషనర్ పి.సంపత్ కుమార్ పాల్గొన్నారు.

### అధికార దాహంతో రాజకీయ పరుగులు

**ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో :** నేటి రాజకీయాల్లో నాయకులు ప్రజలకు మేలు చేసే సంగతేమోగానీ వారి ప్రయోజనాలకు భంగం కలిగే చోట క్షణమైనా ఉండరన్నది కొంతమంది విశాఖ నాయకులను చూస్తే అర్థమవుతోంది. 2024 ఎన్నికల్లో ఘోరపరాజయాన్ని చవిచూసిన వైసిపికి చెందిన కొంతమంది మాజీ మంత్రులు, నాడు శాసనసభ బరిలో నిలిచిన వారు తాజాగా ఆ పార్టీ నుంచి వైదొలగుతూ తమ అభిమానులు, ప్రజల అభివృద్ధి కోసం పార్టీని వీడుతున్నట్లు చెప్పడం చూస్తే అత్యంత హాస్యాస్పదంగా అనిపిస్తోంది. అధికారం ఉంటే అన్నీ ఉన్నట్టుగా భావించే ఈ తరహా నాయకులు ఏ పార్టీలోనూ పూర్తికాలం ఇమడలేరన్నది ప్రత్యేకించి చెప్పాల్సిన పనిలేదు.




**నాయకుల సాకులు చూస్తే షాక్ అవ్వాల్సిందే..!**

తాజాగా విశాఖ పశ్చిమ వైసిపి నాయకులు, విశాఖ డెయిరీ ఛైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ వైసిపికి రాజీనామా చేశారు. గత ఎన్నికల్లో ఆయన ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమి చెందారు. ప్రస్తుతం విశాఖ డెయిరీ ఛైర్మన్‌గా ఉన్నారు. పాడి రైతులంతా విశాఖ డెయిరీ తీరుపై గడచిన కొన్ని నెలలుగా తిరగబడుతున్న సంగతి తెలిసిందే. వారి డిమాండ్లను నెరవేర్చకుండా అధికారం ఉన్న కూటమి పార్టీల్లో ఏదో ఒక వైపు వెళ్లేందుకు ఆడారి ప్రయత్నిస్తున్నారన్న విమర్శలు విశాఖలో వినిపిస్తున్నాయి. మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాస్‌దీ ఇదే వరస. ఆయనకుగల విద్యాలయాలు, ఇతర వ్యాపారాలకు అధికార పార్టీల్లో మూడింటిలో ఏదో ఒక పార్టీ నుంచైనా ఇబ్బందులెదురవుతాయన్న ఆందోళనతో వైసిపి అధిష్టానంపై తిరుగుబాటు చేసి బయటకొచ్చేశారు. రాష్ట్రాభివృద్ధి, ప్రజల కోసం బయటకొచ్చేశానంటూ ఆయన నమ్మబలకడం గమనార్హం. ప్రజా సమస్యలపై గళమెత్తే పరిస్థితి వీరు ఎన్నడూ చేయలేదు. ప్రస్తుతం నిత్యావసర సరుకుల ధరలు పెరుగుదలతో సామాన్య జనం తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. విద్యుత్ బిల్లులు విపరీతంగా పెరిగి అందరినీ కుంగదీస్తున్నాయి. వాటిపైన ఎవరూ మాట్లాడటం లేదు. ఇదిలా ఉంటే సంక్రాంతికి కూడా రేషన్ షాపుల ద్వారా నిండైన రీతిలో సరుకులను పంపిణీ చేసే అవకాశం కనిపించడం లేదు. మరోవైపు పింఛన్లను లక్షల సంఖ్యలో కోత పెట్టేందుకు సర్వేల మీద సర్వేలను కూటమి ప్రభుత్వం చేపడుతోంది. దీంతో పింఛను లబ్ధిదారులు వణికిపోతున్నారు. ఇవేమీ ఈ నేతలకు పట్టడం లేదు. ఇవి ప్రజా సమస్యలు కావా? అన్న ప్రశ్న పలువురి నుంచి వినిపిస్తోంది.

**అధికారం ఎక్కడుంటే అక్కడే...**

'బెల్లం చుట్టూ ఈగలు మూగినట్టు'గా ఇంకా అనేకానేక మంది తాజాగా రాజీనామా చేసిన వారి వెనక క్యూ కడుతున్నట్లు తెలుస్తోంది. రాజకీయ జెండాలు మార్చడం తప్ప నాయకులకు ప్రజల వాస్తవ సమస్యలు ఏనాడూ పట్టలేదన్నది ఇప్పుడున్న తెలుగుదేశం, వైసిపి, జనసేన, బిజెపి నేతలెవరిని చూసినా ఇట్టే అర్థమవుతోంది.

రాష్ట్రంలో అధికారంలో ఏ పార్టీ ఉంటే ఆ పార్టీలోకి జంప్ ఎలా అవ్వాలన్న ఆలోచనే ప్రధాన పార్టీల నేతల్లో కొంత కాలంగా కనిపిస్తోంది. విశాఖపట్నం మాజీ ఎంపీ ఎంవివి.సత్యనారాయణ కూడా తన రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం అన్ని రాజకీయ పార్టీలతో మెళకువతో మసలుకుంటూ తన ప్రాజెక్టులు ఆగకుండా పార్టీల ముఖ్య నేతలతో సత్సంబంధాలు పెట్టుకుని ముందుకు సాగడం తొలినుంచీ ఆనవాయితీగా వస్తోంది.

**IN THE HONOURABLE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT BHEEMUNIPATNAM**
**E.P. No. 26/2020 in Dispute No. 423/2015**

**Between:**
Mis. Margadarsi Chit Fund Private Limited. Seethammapeta Branch Visakhapatnam ... Decree Holder
**And:**
Mr. K.Bhaskara Rao and 5 others ... Judgment Debtors

**PROCLAMATION OF SALE**

Notice is hereby given that by an order of the Court named above, the property of 5th Jdr (i.e. **Pentapalli Dhana Lakshmi, W/o. Chandra Sekhar)** mentioned in the schedule hereunder has been ordered to be sold by public auction in satisfaction of the claim of the decree holder mentioned in the above E.P. for sum of Rs. 11,96.824/- (excluding publication charges and battas) up to the date of sale in the aforesaid dispute against the judgement debtor mentioned above.

Public are hereby informed that the sale will be by public auction and the same will be held between **10-30 A.M. to 05-00 PM on 07-01-2025** at public court ie., PRINICIPAL JUNIOR CIVIL JUDGE'S COURT, BHEEMUNIPATNAM.

At the sale the public are generally invited to bid, either personally or by duly authorised agent subject to terms and conditions to sale which may be had from the counsel for the decree holder whose address particulars are furnished here under.

**SCHEDULE OF PROPERTY**

**The Immovable Property of Jdr 5:** Visakhapatnam District, Madhurawada Sub Registry, Patta No. 585, Covered by Survey No. 4/3, built in 1418 Sft. (Including Common area) and 80 Sft. Car Parking vide Document No. 6385/ 2015, Flat No, 402, 3rd Floor in J.J. Mansion Apartment, Madhurawada Village, Visakhapatnam within the limits of Greater Visakhapatnam Municipal Corporation and bounded as follows
**East :** Open to Sky **West :** Common Corridore
**South :** Open to SKY **North :** Common Corridore
**DHR's Value :** Rs. 30,00,000/-
**FA's Value :** Rs. 50,00,000/-
**JDR's Value :** Not known as the Jdr did not furnish the same.

**P.MURALI GOPAL**
Advocate, Visakhapatnam-530016.
Cell: 98483 20248
Visakhapatnam
Dt. 21-12-2024

# ఎరుపెక్కిన నర్సీపట్నం



నివేదిక ప్రవేశపెడుతున్న జిల్లా కార్యదర్శి లోకనాథం



డప్పుల దరువులతో సందడి చేస్తున్న కళాకారులు

(మొదటి పేజీ తరువాయి..)

పోటీపడ్డారు. విద్యుత్ ఛార్జీల పెరుగుదలను ఖండిస్తూ విద్యుత్ స్తంభాన్ని భుజంపై మోస్తూ భారాల తీవ్రతను కళ్లకు కట్టినట్టు ఓ కామ్రేడ్ తెలియజేశాడు. ర్యాలీకి ముందు రెడ్‌షర్ట్ వాలంటీర్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పార్టీ జిల్లా కార్యదర్శి కె.లోకనాథం కళాకారులతో కలిసి చిందేస్తూ ఉత్తేజం నింపారు.

**ఉక్కుపై కుట్రలు తీవ్రం : వై.వెంకటేశ్వరరావు**

అబిద్ సెంటర్‌లో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు అడిగర్ల రాజు అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వై.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎంతో చరిత్ర కలిగిన విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌కు సొంత గనులు ఎందుకు కేటాయించడంలేదని ప్రశ్నించారు. ప్లాంట్ ప్రైవేటీకరణకు రోజురోజుకూ కుట్రలు పెరుగుతున్నాయన్నారు. నక్కపల్లి ప్రాంతంలో మిట్టల్ స్టీల్‌ప్లాంట్‌కు కారుచౌకగా భూములు కట్టబెట్టి రాయితీలు కల్పించడానికి ప్రభుత్వాలు ప్రయత్నిస్తున్నాయి తప్ప ప్రభుత్వరంగ స్టీల్‌ప్లాంట్‌ను రక్షించుకోవాలన్న ఆలోచనలో లేవన్నారు. ఉక్కుపై స్పీకర్ అయ్యన్నపాత్రుడు స్పందించాలని కోరారు.

**నర్సీపట్నం కేంద్రంగా ఐటిడిఎ ఏర్పాటు చేయాలి : కిల్లో సురేంద్ర**

పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కిల్లో సురేంద్ర మాట్లాడుతూ నర్సీపట్నం కేంద్రంగా ఐటిడిఎ ఏర్పాటు చేయాలన్నారు. కిలో జీడి పిక్కలను 200 రూపాయల చొప్పున రైతు సేవా కేంద్రాల ద్వారా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అటవీ ప్రాంత సహజ వనరులు ప్రయివేటు వ్యక్తుల పరం కాకుండా ఐక్య ఉద్యమాలతో అడ్డుకోవాలన్నారు. అందరికీ విద్య, వైద్యం, ఉపాధి గ్యారంటీ కోసం పోరాటాలు నిర్వహించాలన్నారు.

**మూతపడ్డ సుగర్ ఫ్యాక్టరీలను తెరిపించాలి : కె.లోకనాథం**

పార్టీ జిల్లా కార్యదర్శి కె.లోకనాథం మాట్లాడుతూ జిల్లాలో మూతపడ్డ తుమ్మపాల, ఏటికొప్పాక, తాండవ సహకార సుగర్ ఫ్యాక్టరీలను తెరిపించాలన్నారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, పోలవరం ఎడమ కాలువ పనులు పూర్తిచేసినపుడే సాగునీటి సమస్య పరిష్కారమవుతుందన్నారు. అనకాపల్లి ఎంపీ సిఎం రమేష్ విశాఖ స్టీల్ ప్లాంట్ సమస్యను పట్టించుకోవడంలేదని అన్నారు. కూటమి ప్రభుత్వ వాగ్దానాల అమలుకు చేపట్టబోయే పోరాటాల్లో ప్రజలు భాగస్వామ్యం కావాలన్నారు.

పార్టీ అనకాపల్లి జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.ప్రభావతి మాట్లాడుతూ మోడీ పాలనలో మహిళలకు రక్షణ కరువైందన్నారు. అనంతరం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, డి.వెంకన్న, జి.కోటేశ్వరరావు మాట్లాడారు. పార్టీ సీనియర్ నాయకులు సాపిరెడ్డి నారాయణమూర్తి, ఎల్.గౌరి, సూర్యప్రభ, తదితరులు పాల్గొన్నారు.

**ఏచూరికి ఘన నివాళి**

అనంతరం ప్రతినిధుల సభ ఎ.బాలకృష్ణ నగర్, సత్తిబాబు ప్రాంగణం, మళ్ల సత్యనారాయణ వేదికగా ప్రారంభమైంది. పార్టీ జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి, అమర వీరుల చిత్రపటాలకు వై.వెంకటేశ్వరరావు తదితరులు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ప్రతినిధుల సభకు అధ్యక్షవర్గంగా డి.వెంకన్న, ఆర్.శంకరరావు, గంటా శ్రీరామ్, డిడి.వరలక్ష్మి వ్యవహరించారు. రాజకీయ నిర్మాణ నివేదికను పార్టీ జిల్లా కార్యదర్శి కె లోకనాథం ప్రవేశపెట్టారు. అనంతరం చర్చలు సాగాయి.

**సిపిఐ అపూర్వ స్వాగతం**

సిపిఎం ర్యాలీకి పట్టణంలో సిపిఐ నాయకులు పూలు జల్లుతూ అపూర్వ స్వాగతం పలికారు. మార్క్సిజం, వామపక్షాల ఐక్యత వర్థిల్లాలి అంటూ నినాదాలు చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ, జిల్లా సహాయ కార్యదర్శి మాకిరెడ్డి రాము, జి.గురుబాబు, శివలంక కొండలరావు, జి.రాధాకృష్ణ, నల్లబెల్లి శ్రీరామమూర్తి, చౌదరి, నూకరాజు తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీకి స్వాగతం పలికేందుకు వచ్చిన సిపిఐ నాయకులు

**IN THE HON'BLE COURT OF THE VI ADDL.SENIOR CIVIL JUDGE AT : VISAKHAPATNAM**
**APPEAL SUIT No.53/2022**

Between:
**Smt. Pedada Janakamma** & 5 others (The Appellants 1 to 5 are rep.by their GPA Holder Sri Pedada Ramu the 6th Appeallant herein) ...Appellants
And
**Sri Vallabha josyula Venkata Narasimha Kumara Sharma** & 4 others ...Respondents

**NOTICE**

To,
**R-2: Sri Pedada Venkata Rao,** S/o. late Suryanarayana, Hindu, aged 62 years, R/at Railway Colony, Seva Nagar, Visakhapatnam.
**R-3: Smt. PVB Radha Chintamani,** W/o. late Prathivadi Bayankaram Venkata Chintamani, Hindu, aged 64 years, R/at D.No.22-39-28, Kanchara Veedhi, Chengalarao Peta, Visakhapatnam.
**R-4: Sri Vasudev Prativadi bayankara,** S/o. late Prathivadi Bayankaram Venkata Chintamani, Hindu, aged 44 years, Rest-do-
**R-5: Smt. Sudha Valli Prativadi bayankara,** D/o. late Prathivadi Bayankaram Venkata Chintamani, Hindu, aged 40 years, Rest-do-

Please take notice that the above named Appellants filed the above appeal against the Decree and Judgment passed in O.S.1382/2008 dated 06-04-2022 by the V Addl. Junior Civil Judge, Visakhapatnam and in which though the notices were sent many a time to all of you through Court and R.P., but all of you have intentionally avoided to receive the same and the Hon'ble Court was pleased to issue notice through this paper publication and the above matter stands posted to **27-12-2024** for your appearance. All of you have to attend either in person or through your counsel on that day at about **10:30 A.M** in the above stated Hon'ble Court, failing which the matter will be decided in your absence.

**V.S. PAVAN**
Advocate for appellant,
Visakhapatnam.

**మహారాజశ్రీ ఆరవ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, విశాఖపట్నంలో**
**ఈ.పి.08/2023 ఇన్. ఓ.ఎస్. 706/2013**

బిట్వీన్:
**శ్రీ కర్రి సుధీర్ రెడ్డి..** ...డీ.హెచ్.ఆర్
అండ్
**పడాల సత్యనారాయణరెడ్డి** ...జే.డీ.ఆర్

**వేలం ప్రకటన**

ఇందు మూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని పై కేసు నంబరు డిక్రీ అమలులో బాకీ రాబట్టే నిమిత్తము పైన ఉదహరించిన న్యాయస్థానంలో తే.06-01-2025దిన ఉదయం. గం. 10.30 ని.ల నుంచి సాయంత్రం 5 గంటల మధ్యకాలంలో కోర్టు వారు బహిరంగ వేలం వేయుదురు. కావున వేలంలో పాల్గొనదలచిన వారు ఆ సమయంలో వేలంలో పాల్గొనవచ్చని ఇందుమూలంగా తెలియపరచడమైనది.

**వేలం ఆస్థి వివరములు :**
విశాఖపట్నం జిల్లా మహా విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, మధురవాడ సబ్-రిజిస్ట్రార్, మధురవాడ సర్వే నంబరు. 353/5 పార్ట్, వుడా ఎల్ పీ లే అవుట్ నెం. 20/2008, ప్లాట్ నంబర్లు 53, 53ఎ లో 489 చ.గజములు గల స్థలానికి హద్దులు.
**తూర్పు :** ప్లాట్ నంబరు. 54
**దక్షిణం :** ఖాళీ నివేశన స్థలం
**పడమర :** 40 అడుగుల రోడ్డు
**ఉత్తరం :** 80 అడుగుల రోడ్డు
డీహెచ్ఎర్ విలువ: రూ. 20,00,000/- (ఇరువది లక్షల రూపాయలు మాత్రమే)
అమీనా విలువ: రూ. 24,45,000/- (ఇరువది నాలుగు లక్షల నలభై ఐదు వేలు మాత్రమే)
హియిరింగ్ డేటు తే.06-01-2025ది

**ఎన్.ఎస్.వి.రెడ్డి**
అడ్వకేట్, అక్కయ్యపాలెం,
విశాఖపట్నం -530016
ఫోన్ : 9393102036

**బహిరంగ నోటీసు**
**మహారాజశ్రీ పార్వతీపురం సీనియర్ సివిల్ జడ్జివారి కోర్టు**
**ఇ.పి. 5/2020 ఇన్ ఓ.యస్. 59/2010**

ఏటూరి రాజు .......డిక్రీ హోల్డర్
మరియు
దొగ్గ సింహాచలం వగైరాలు .......జె.డి.ఆర్.లు
1) దొగ్గ సింహాచలం, తండ్రి సోమినాయుడు, వయస్సు 56 సం॥లు, డోరు నెం.20-116-2, కనకమహాలక్ష్మి నిలయం, చెంగలరాయుడు పేట, విశాఖపట్నం.
2) దొగ్గ పార్వతి, భర్త సింహాచలం, వయస్సు 54 సం॥లు, డోరు నెం.20-116-2, కనకమహాలక్ష్మి నిలయం, చెంగలరాయుడు పేట, విశాఖపట్నం.

పై నెంబరు అమలులో డిక్రి హోల్డర్ అయిన ఏటూరి రాజు పై నెంబరు అమలును మహారాజశ్రీ పార్వతీపురం సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో మీ పైన ఓ.యస్. నెం.59/2010 దావాలో డిక్రి కాబడిన ప్రకారము సదరు పైకము రూ.2,70,249/- లును అమలు షెడ్యూల్ లో చూపిన మీ ఆస్తిని జప్తు చేసి వేలం ద్వారా రాబట్టుకొనే నిమిత్తం పై నెంబరు అమలును దాఖలు చేయగా అందున కోర్టు వారి ఉత్తర్వులు మేర సి.పి.సి. ఆర్డర్ 21 రూలు 54 ప్రకారము నోటీసు జారీచేసి యున్నందున ఈ బహిరంగ నోటీసు ద్వారా సదరు అమలు **10-01-2025** నాటికి వాయిదా అయి ఉన్నది. కావున పైన పేర్కొన్న అమలులో మీకు వాదన ఉన్న యెడల మీ వ్రాతమూలక స్టేట్‌మెంట్ వగైరాలు ఉన్న యెడల వాటితో సహ పై వాయిదా తేదీన, సదరు కోర్టులో వ్యక్తిగతముగా గాని లేదా తమ న్యాయవాది ద్వారా గాని హాజరై తమ వాదన మరియు లిఖితములను దాఖలు జేయవలసినదిగా మహారాజశ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది. పై చెప్పబడిన తేదిన హాజరు కాకుండ తప్పి పోయే యెడల మీ పరోక్షమందు పై వాద్యమును విమర్శ చేసి మహారాజశ్రీ కోర్టు వారు తీర్మానించడమగునని కోర్టు వారి ఉత్తర్వులు అనుసరించి ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

**ఎమ్. బెనర్జీ**
ఏడ్వొకేట్, బొబ్బిలి,
విజయనగరం జిల్లా,
సెల్ నెం. 9440592366.



## ఆకర్షణీయంగా 'మన భీమిలి'

**ప్రజాశక్తి -భీమునిపట్నం** : స్థానిక బీచ్ రోడ్డు జీసస్ పార్కులో జివిఎంసి ఒకటో జోన్ అధికారులు 'మన భీమిలి' పేరుతో తాజాగా ఏర్పాటుచేసిన లోగో పర్యాటకులను, సందర్శకులను ఆకట్టుకుంది. అత్యంత ఆకర్షణీయంగా ఈ లోగోను ఏర్పాటుచేశారు. జివిఎంసి నిధులు రూ.90 వేలతో ఈ లోగోను ఏర్పాటుచేసినట్లు ఒకటో జోన్ పబ్లిక్ వర్క్స్ అసిస్టెంట్ ఇంజినీర్ సురేష్ తెలిపారు.

# శిథిలావస్థలో ఎఎన్ఎం సబ్‌సెంటర్

### శనివారం కూలిన శ్లాబ్ పెచ్చులు


**ప్రజాశక్తి -పద్మనాభం** : మండలంలోని రెడ్డిపల్లి సచివాలయం పరిధిలో ఉన్న ఎఎన్ఎం సబ్ సెంటర్ శిథిలావస్థలో ఉంది. మూడు రోజుల నుంచి కురిసిన వర్షాలకు శనివారం మందులు పంపిణీ చేసిన గదిలో శ్లాబ్ పెచ్చులు భారీగా ఊడి పడిపోయాయి. ఆ సమయంలో ఆశా వర్కర్లు, ఎఎన్ఎంలు వరండాలో ఉండటంతో ప్రమాదం తప్పింది.

ఈ భవనం 1999లో అప్పటి ఎంపీగా ఉన్న ఎంవివిఎస్



ఊడి వేలాడుతున్న విద్యుత్ పరికరాల బోర్డు

మూర్తి పార్లమెంట్ అభివృద్ధి నిధులతో నిర్మించారు. సుమారు రెండు సెంట్లు స్థలంలో రోగులకు మందులు పంపిణీ చేసే గది, ఎఎన్ఎం నివాసానికి గదులు నిర్మించారు. మందుల గదిలో ఉన్న కిటికీలకు చెద పట్టి పడిపోయాయి. ఎఎన్ఎం



పెచ్చులూడి పడిన సబ్ సెంటర్ భవనం

గది కూడా నివాసానికి అనుకూలంగా లేకుండా పోయింది. అందులో విష కీటకాలు చేరాయి. ప్రస్తుతం వర్షాల వల్ల శ్లాబ్ నుంచి కిందికి నీరు కారుతోంది. కరెంటు బోర్డులు షాక్ కొడుతున్నాయి. లైట్లు, ఫ్యాన్లు, రిఫ్రిజిరేటర్ల స్విచ్‌లు వేయడానికి కూడా సిబ్బంది భయపడుతున్నారు. ప్రతి బుధ, శనివారాల్లో చిన్న పిల్లలకు వ్యాక్సిన్లు వేస్తుంటారు. ఆ సమయంలో ఎటువంటి ప్రమాదం జరిగిన భారీ స్థాయిలో నష్టం ఉంటుందని సిబ్బంది ఆందోళన చెందుతున్నారు. భవనానికి మరమ్మతులు చేయాలని ఎన్నిసార్లు విజ్ఞప్తులు చేసినా ఎవరూ పట్టించుకోవడంలేదని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ భవనాన్ని తొలగించి కొత్తది నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.

## నేరాలు ఘోరాలు

### 10 కిలోల గంజాయి స్వాధీనం

**ప్రజాశక్తి నర్సీపట్నం టౌన్:**మండలంలో గురందర పాలెం గ్రామం శివారులో 10కిలోల గంజాయిని ఎస్ఐ రాజారావు శనివారం స్వాధీనం చేసుకున్నారు. చింతపల్లి నుండి గురందరపాలెం జంక్షన్ వైపుగా స్కూటీ పై ముగ్గురు వ్యక్తులు వస్తుండగా పట్టుకున్నట్లు పోలీసులు తెలియజేశారు. 10 కేజీల గంజాయితో పాటు ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామన్నారు. స్కూటీ, మొబైల్ ఫోన్స్ స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు తెలియజేశారు.

### నేడు ఉచిత వైద్య శిబిరం

**ప్రజాశక్తి -తగరపువలస** : స్థానిక మెయిన్ రోడ్డు ఆంజనేయ స్వామి ఆలయం ఎదురుగా ఉన్న శ్రీనివాస హెల్త్ కేర్ వద్ద ఈ నెల ఆదివారం ఉచిత వైద్య శిబిరంం నిర్వహించనున్నట్లు ఆసుపత్రి వైద్యులు సిహెచ్.నవీన్‌గుప్తా శుక్రవారం తెలిపారు. తమ ఆసుపత్రి మొదటి వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన ఉచిత వైద్యశిబిరాన్ని స్థానికులు వినియోగించుకోవాలని కోరారు. ఉదయం 10 గంటలకు వైద్య శిబిరం ప్రారంభమవుతుందని తెలిపారు.

# తుపానుకు అన్నదాతలు విలవిల



ఆనందపురం మండలం సిర్లపాలెంలో తడిసిన పంటను పరిశీలిస్తున్న వ్యవసాయాధికారులు

**ప్రజాశక్తి - యంత్రాంగం**

**అల్పపీడనం ప్రభావంతో ఇటీవల కురుస్తున్న వర్షాలతో రైతులు అల్లాడిపోతున్నారు. చేతికందికొచ్చిన పంటలు నష్టపోయారు.**

**ఆనందపురం** : తుపాను కారణంగా ఇటీవల కురుస్తున్న వర్షాలతో భీమిలి వ్యవసాయ డివిజన్ పరిధి భీమిలి, ఆనందపురం, పద్మనాభం మండలాల్లో అన్నదాతలు విలవిలలాడుతున్నారు. నియోజకవర్గంలో అధికారుల లెక్కల ప్రకారం సుమారు 96 ఎకరాల విస్తీర్ణంలో వరి పంట పొలాల్లో కోసి కుప్పలు పెట్టకుండా ఉండి తడిసిపోయింది. ఇంకా కోయాల్సిన పంట సుమారుగా 585.75 ఎకరాల విస్తీర్ణం ఉంది. 8847.4 ఎకరాల్లో కోసిన పంటను రైతులు కుప్పలుగా పెట్టి జాగ్రత్త పరిచారు. రైతులు సుమారు 2079.4 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా అమ్ముకున్నారని అధికారులు తెలిపారు. సుమారు 83.5 ఎకరాలలో వరి పంట నేల వాలి తడిచిపోయింది. ఈ వర్షాలు ఏకధాటిగా కురుస్తున్న కారణంగా పడిపోయిన వరి పనల నుంచి మొలకలు వచ్చే అవకాశముందని అధికారులు చెబుతున్నారు. కోసి పొలాల్లో కుప్పలు వేయకుండా ఉన్న 91 ఎకరాల్లో ఉన్న వరి పంట మొలకలు రావడంతోపాటు రంగు మారే అవకాశం ఉంది.

రైతు సేవా కేంద్రం అధికారులు, వ్యవసాయ శాఖ అధికారులు పొలాలను సందర్శించి పంటను పరిశీలిస్తున్నారు. నిల్వ చేరిన నీటిని రైతులచే తీయిస్తున్నారు. నీట తడిచిన వరి పనలపై ఉప్పునీటి ద్రావణాన్ని పిచికారి చేయిస్తున్నారు.

**పంటల పరిశీలన**

ఆనందపురం మండలం సిర్లపాలెం, పద్మనాభం మండలం విలాస్‌ఖాన్‌పాలెం గ్రామాల్లో వరి, మొక్కజొన్న పంటలను భీమిలి వ్యవసాయ సహాయ సంచాలకులు బి.విజయప్రసాద్, వ్యవసాయ అధికారి సంధ్యరత్నప్రభ, పద్మనాభం మండల వ్యవసాయాధికారి ఎం.వెంకటసింహాచలం రైతుల సమక్షంలో పరిశీలించారు.

## నీటిలో వరికుప్పలు

**ప్రజాశక్తి -పద్మనాభం** : అల్పపీడనం వల్ల వచ్చిన వర్షాలతో పూర్తిగా పంట నష్టం జరిగిందని రైతులు ఆందోళన చెందుతున్నారు. మద్ది, వికె.పాలెం, అనంతవరం, బాంధేవపురం, పాండ్రంగి, పద్మనాభం, కృష్ణాపురం, రెడ్డిపల్లి గ్రామాల్లో వరికుప్పలో నీటిలో మునిగిపోయాయి. దీంతో ధాన్యం నుంచి మొలకలు వస్తున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇదే గ్రామాల్లో 10 రోజుల క్రితం వరి పంట కోసి వెంటనే వరి కొయ్యలు దుక్కి చేయకుండా కొంతమంది మొక్కజొన్న పంటను వేశారు. మరి కొంతమంది మెట్ట పొలాల్లో మొక్కజొన్న పప్పును వేశారు. రెండు మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షం



పొలంలో నీటిలోనే ఉన్న వరి కుప్పలు

కురవడంతో పొలాల్లో నీరు చేసి మొక్కజొన్న గింజలు కుళ్లిపోయినట్లు రైతులు తెలిపారు. 110 ఎకరాల్లో మొక్కజొన్న పంట నష్టపోయింది. చోడి ఎదపంట పూర్తిగా నష్టపోయింది. పంట చేతికొచ్చిన సమయానికి వర్షాలు రావడంతో పూర్తిగా నష్టపోయామని, అప్పులు కూడా తీర్చలేని పరిస్థితుల్లో ఉన్నామని రైతుల ఆందోళన చెందుతున్నారు.

## ప్రతికూల వాతావరణం.. దిక్కుతోచని రైతాంగం

**భీమునిపట్నం** : ప్రకృతి వైపరీత్యాలకు మొదటిగా అన్ని విధాలా దెబ్బతింటున్నది రైతాంగమే. ఆరుగాలం శ్రమించి పండించిన పంటకు అననుకూల వాతావరణ పరిస్థితులు రైతును దెబ్బతీస్తున్నాయి. గిట్టు బాటు ధర ఏటూ రావడంలేదు. మరో వైపు ఏటా పెరుగుతున్న పెట్టుబడులు రైతును మరింత కుంగదీస్తున్నాయి.

ప్రభుత్వం ధాన్యం క్వింటాలుకు మద్దతు ధర 'ఎ' గ్రేడ్ రూ.2,320, సాధారణ రకం రూ.2,300. ఇందుకు బోలెడు నిబంధనలు ఉన్నాయి. ప్రతికూల పరిస్థితుల్లో ధాన్యం దిగుబడులు లేవని రైతులు అంటున్నారు. ఎకరాకు 20 నుంచి 25 బస్తాల దిగుబడి వస్తే కొంత ఊరట ఉండేదని, ఇప్పుడు 18 నుంచి 20 బస్తాలు రావడం గగనంలా ఉందని కొంత మంది రైతులు చెబుతున్నారు.

**పెట్టుబడులు ఇలా...**

ఎకరా వరి పంట సాగుకు పెట్టుబడులు పరిశీలిస్తే..నారు మడి కోసం రూ.వెయ్యి, దుక్కి దున్నేందుకు రూ.4 వేలు, ఆకు తీసి ఉడిచేందుకు రూ.8 వేలు, కలుపు తీతకు రూ.4వేలు, యూరియా 3 బస్తాలు, రెండు బస్తాలు డిఎపి వాడుతున్నారు. ప్రతి ఏటా వీటి ధరలు పెరుగుతున్నాయి. గతేడాది రూ.280 ఉన్న యూరియా ధర నేడు రూ.330కి, రూ.1200 ఉన్న డిఎపి రూ.1700కు చేరింది. ఇక మందులు పిచికారీ చేసేందుకు రూ.3 వేలు ఖర్చు అవుతున్నట్లు రైతులు తెలిపారు.

**సాగు ఇలా...**

భీమిలి మండలంలో వరి సాగు 1250 ఎకరాలు, ఆనందపురం మండలంలో 1627 ఎకరాలు, పద్మనాభం మండలంలో 7,200 ఎకరాల్లో వరి పంట సాగైంది.

**ధాన్య సేకరణ, కొనుగోలుపై ప్రతికూల ప్రభావం..**

ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో ధాన్యం సేకరణ ఒకింత మందకొడిగా సాగుతోంది. రైతు సేవా కేంద్రం కేంద్రంగా పిఎసిఎస్, సిఇంల పర్యవేక్షణ, పౌర సరఫరాలు, వ్యవసాయ శాఖ అధికారుల మార్గ దర్శనంలో ధాన్యం సేకరణ, కొనుగోళ్ల ప్రక్రియ జరుగుతోంది. ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల వారీగా ధాన్యం సేకరణ, కొనుగోళ్ల ఇలా ఉన్నాయి.

భీమిలి మండలంలోని తగరపువలస పిఎసిఎస్ పరిధిలో ఇప్పటి వరకు 40 మంది రైతుల నుంచి 110 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశారు. మజ్జివలస పరిధిలో ముగ్గురు రైతుల నుంచి 3.5 మెట్రిక్ టన్నులు, ఆనందపురం పరిధిలో 75 మంది రైతుల నుంచి 315 టన్నులు, పద్మనాభం పరిధిలో

30 మంది నుంచి 139.5 టన్నులు, రెడ్డిపల్లి పరిధిలో 84 మంది నుంచి 285 టన్నులు, పాండ్రంగిలో 30 మంది నుంచి 139.5 టన్నులు, బాందేవుపురంలో 228 మంది నుంచి 315 మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని సేకరించి కొనుగోళ్ల చేశారు.

## గోస్తనీ కాజ్‌వే వద్ద హెచ్చరిక బోర్డు

**పద్మనాభం** : మండలంలోని పాండ్రంగి గోస్తనీ నది కాజ్‌వే గుండా ఎవరూ ప్రయాణం చేయొద్దని పద్మనాభం తహశీల్దార్ కె.ఆనందరావు కోరారు. ఈ మేరకు శనివారం కాజ్‌వే వద్ద 'గోస్తనీ నదిలోకి ఎవరూ వెళ్లకూడదని' హెచ్చరిక బోర్డులు ఏర్పాటుచేశారు. నది ప్రవాహం ఉధృతంగా ఉండటంతో కాజ్‌వే పైనుంచి గ్రామస్తులు ప్రయాణం చేయవద్దని చెప్పారు. హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడంతో పాటు రెండు వైపులా ఒక్కొక్కరిని సెక్యూర్టీగా ఏర్పాటు చేశారు. ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్య తీసుకున్నట్లు తహశీల్దార్ తెలిపారు.




గోస్తనీ నది వద్ద ఏర్పాటుచేసిన హెచ్చరిక బోర్డు



రహదారి మధ్యలో ఏర్పడిన పెద్ద గుంత

## రోడ్డుపై పెద్ద గుంత

**ప్రజాశక్తి -గాజువాక :** గాజువాక వై జంక్షన్ నుంచి స్టీల్‌ప్లాంట్‌కు వెళ్లే ప్రధాన రహదారిలో దుర్గానగర్ కూడలి వద్ద పెద్ద గుంత ఏర్పడింది. నాలుగు రోడ్ల కూడలి అయిన ఈ ప్రధాన రహదారిలో రోజూ వందలాది మంది స్టీల్‌ప్లాట్ ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులు, విద్యార్థులు, వాహనదారులు ప్రయాణిస్తారు. వందలాది మంది ప్రయాణించే ఈ రహదారి అధ్వానంగా మారినప్పటికీ అధికారులు పట్టించుకోవడంలేదు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు గుంతలో నీరు చేరింది. ఈ గుంత వద్ద వాహన చోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. అధికారులు తక్షణమే స్పందించి గుంతను పూడ్చాలని ప్రజలు కోరుతున్నారు.

## కిడ్నీ వ్యాధిగ్రస్తునికి రూ.20 వేలు సాయం

**ప్రజాశక్తి -పద్మనాభం :** మండలంలోని తునివలస గ్రామంలో కొంతకాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న పొట్నూరు పరదేశమ్మకు వైఎస్.జగన్మోహన్‌రెడ్డి జన్మదినం సందర్భంగా రూ.20 వేలును వైసిపి నాయకులు అల్లుఅప్పలరాజు ఆధ్వర్యాన అందించారు. ఈ కార్యక్రమంలో తునివలస సర్పంచ్ సుంకర పైడిరాజు, ఎంపిటిసి సభ్యులు కిలారి సూర్యనారాయణ, ఉప సర్పంచ్ గాడు పవన్, మాజీ సర్పంచ్ అట్టాడ అప్పారావు, నాయకులు సుంకర బంగారప్పడు, ముసునూరి చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఫిట్‌నెస్ టెస్టింగ్ సెంటర్‌ను సందర్శించిన మంత్రి రాంప్రసాద్ రెడ్డి

**ప్రజాశక్తి -ఆనందపురం :** ఉత్తరాంధ్ర జిల్లాల పర్యటనలో భాగంగా రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఆనందపురం మండలం, గంభీరంలోని డ్రైవింగ్ లైసెన్స్ అండ్ ఫిట్‌నెస్ టెస్టింగ్ సెంటర్‌ను శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రికి జిల్లా రవాణా శాఖ అధికారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం కార్యాలయం నుంచి అందిస్తున్న వివిధ సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిటిసి ఆదినారాయణ, ఆర్‌టిఓ రామ్‌కుమార్, విశాఖ జిల్లా రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.

## పరీక్షలను ఉత్సవంలా జరుపుకోవాలి

**ప్రజాశక్తి -భీమునిపట్నం :** పరీక్షలను ఉత్సవంలా జరుపుకోవాలన్న ఉద్దేశంతో 9వ తరగతి నుంచి ఇంటర్ వరకు చదువుతున్న విద్యార్థులకు 'పరీక్ష పే చర్చ' పేరిట ప్రధాన మంత్రితో నేరుగా మాట్లాడే అవకాశం కల్పించినట్లు స్థానిక ప్రభుత్వ డైట్ ప్రిన్సిపల్ ఎం.జ్యోతికుమారి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల14న ప్రారంభమైన ఈ కార్యక్రమం 2025 జనవరి 14 వరకు కొనసాగుతుందని తెలిపారు. ప్రతి రాష్ట్రం నుంచీ ఎంపికచేయబడిన ఇద్దరు విద్యార్థులు, ఒక ఉపాధ్యాయుడుతో పాటు కళా ఉత్సవంలో గెలుపొందిన విద్యార్థులకు ప్రధాన మంత్రితో నేరుగా మాట్లాడే అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. పరీక్షలకు సంబంధించి ఒత్తిడి, కెరీర్ డెవలప్‌మెంట్, విద్యార్థుల భవిష్యత్, ఆశయాలు, విద్యార్థి జీవితం గురించి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ప్రశ్నలు అడిగే అవకాశం ఉందని వివరించారు. ప్రశ్నల నిడివి గరిష్టంగా 500 పదాల వరకు ఉండొచ్చని పేర్కొన్నారు. https :// Innova teindia 1.mygov.in / లింకు ద్వారా పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. సంబంధిత వెబ్ సైట్‌లో నమోదై, మొబైల్ లేదా ఈ మెయిల్ ఒటిపి ద్వారా లాగిన్ అయ్యాక ప్రశ్నలను పంపించాలని తెలిపారు. పిపిసి 2025 నోడల్ అధికారిగా మన రాష్ట్రానికి ఎపిఎస్‌ఇఆర్‌టి డైరెక్టర్ ఎంవి.కృష్ణారెడ్డిని ప్రభుత్వం నియమించినట్లు తెలిపారు. ఉమ్మడి విశాఖ జిల్లా నోడల్ ఏజెన్సీగా డైట్ వ్యవహరిస్తుందని పేర్కొన్నారు. డైట్ అధ్యాపకులు జిజిఎస్.నాగేశ్వరరావు, జి.రవి కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తారని తెలిపారు. ఉమ్మడి విశాఖలోని ఎంఇఒలు, హెచ్‌ఎంలు కార్యక్రమం విజయవంతానికి కృషిచేయాలని కోరారు.

## 200 మందికి కంటి వైద్యసేవలు

**ప్రజాశక్తి -గాజువాక :** విశాఖ ఐ కేర్ సహకారంతో అదానీ గంగవరం పోర్టు ఉచిత కంటి వైద్యశిబిరాన్ని శనివారం నిర్వహించింది. 200 మందికి ఉచితంగా కంటి పరీక్షలు చేసి, మందులు అందించారు. కార్యక్రమంలో 75వ వార్డు కార్పొరేటర్ పులి లక్ష్మీబాయి, పులి వెంకట రమణారెడ్డి, అదానీ పోర్టు సిఎస్‌ఆర్ టీం సభ్యులు సిహెచ్.రమేష్‌బాబు, బాబ్జి, ప్రసాద్, డాక్టర్ రేవతి పాల్గొన్నారు.

# పోర్టు హాస్పిటల్ టెండర్లకొస్తే అడ్డుకుంటాం

### సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు

**ప్రజాశక్తి-సీతమ్మధార :** పోర్టు హాస్పిటల్ టెండర్‌కు ఎవరొచ్చినా అడ్డుకుంటామని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నరసింగరావు హెచ్చరించారు. పోర్టు హాస్పిటల్ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఆసుపత్రి వద్ద చేపట్టిన రిలే దీక్షలు శనివారం నాటికి 82వ రోజుకు చేరుకున్నాయి. వర్షం సైతం లెక్కచేయకుండా నిరసన దీక్ష కొనసాగింది. ఈ దీక్షలనుద్దేశించి సిహెచ్.నర్సింగరావు మాట్లాడుతూ, హాస్పిటల్ టెండర్‌కు వచ్చిన వారిని అడ్డుకోవాలని, తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. ప్రైవేటీకరణ నిర్ణయం అనైతికమని, హాస్పిటల్ అభివృద్ధి కార్మికుల కృషితోనే సాధ్యమైందని తెలిపారు. సుమారు 40 వేల మంది కార్మికుల ఆరోగ్యానికి సంబంధించిన సేవలను ప్రైవేట్ వారికి అప్పగించడం అనర్థమని పేర్కొన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుంచి ప్రభుత్వరంగ సంస్థల అమ్మకాన్నే ప్రథమ పనిగా పెట్టుకుందని విమర్శించారు. కార్మిక పోరాటాలతో ప్రైవేటీకరణ కాకుండా అడ్డుకుంటున్నారని తెలిపారు. ఈ పోరాటానికి సిఐటియు రాష్ట్ర కమిటీ పూర్తి అండదండలు ఉంటాయని తెలిపారు.

యునైటెడ్ పోర్టు అండ్ డాక్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) గౌరవాధ్యక్షులు విఎస్.పద్మనాభరాజు మాట్లాడుతూ, పోర్టు యాజమాన్యం వద్ద రిజర్వ్ ఫండ్లు, వేల ఎకరాల భూమి ఉన్నప్పటికీ ప్రైవేటీకరణ నిర్ణయం అన్యాయమన్నారు. ఈ నిర్ణయాన్ని వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రైవేటీకరణ ఆపే వరకు కార్మికులు, ప్రజాసంఘాలు, రాజకీయ పార్టీలు కలిసి పెద్ద ఎత్తున ఉద్యమించేందుకు సిద్ధమని హెచ్చరించారు. అవసరమైతే పోర్టు హాస్పిటల్‌ను ముట్టడిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కె.సత్యనారయణ, జక్కన సత్యనారాయణ, డి.జగన్, శంకరరావు, సిహెచ్.త్రినాధరావు, కెఎస్.కుమార్, రాఘవులు, రాము, నాయుడు తదితరులు పాల్గొన్నారు.



దీక్షలో కూర్చున్న పోర్టు కార్మికులు, నేతలు, ఇన్‌సెట్‌లో మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు

# విద్యార్థులకు నైతిక విలువలు నేర్పాలి




మాట్లాడుతున్న జిపిఆర్ కృష్ణ

**ప్రజాశక్తి -గాజువాక :** విద్యార్థులకు తల్లిదండ్రులు నైతిక విలువలు నేర్పాలని జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు ఎస్‌వికె.పరశురాం సూచించారు. ఇంటర్మీడియట్ స్థాయిలో ఉపయోగపడే ఐఐటి, నీట్ కోర్సులను తక్కువ ఫీజులతో పేద, మధ్యతరగతి విద్యార్థులకు అందించాలనే ఉద్దేశంతో బడ్జెట్ స్కూల్స్ ఆధ్వర్యాన ఎయిమ్స్ అకాడమీని శనివారం గాజువాకలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్‌వికె.పరశురాం మాట్లాడుతూ, ఇలాంటి అకాడమీ ఏర్పాటు వల్ల పేద విద్యార్థులకు ఉపయోగపడుతుందని అన్నారు. ఇండియన్ నేవీ పరాక్రమ్ డాక్టర్ జిపిఆర్.కృష్ణ మాట్లాడుతూ, బడ్జెట్ స్కూల్స్ ఒక ఫోరంగా ఏర్పడి పేద విద్యార్థులకు ఐఐటి, నీట్ కోర్సులను అందించడం కోసం ఎయిమ్స్ అకాడమీని ప్రారంభించడం శుభ పరిణామం అన్నారు. దీన్ని తల్లిదండ్రులు ఉపయోగించుకోవాలని కోరారు. ఎయిమ్స్ అకాడమీ ఫౌండర్ డైరెక్టర్ ఎ.వాసుదేవరావు మాట్లాడుతూ, తల్లిదండ్రులకు భారం కాకుండా కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా బడ్జెట్ స్కూళ్ల ఆధ్వర్యాన ఈ అకాడమీని ప్రారంభించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎడ్యుహంట్ ప్రోగ్రామర్ గిరిప్రసాద్, ఎయిమ్స్ డైరెక్టర్లు డి.వేణుగోపాల్, వై.ప్రసాదరావు, డి.లక్ష్మణరావు, వై.వరప్రసాద్, ఆర్.ఢిల్లీరావు, ఎస్.లక్ష్మణరావు, ఎం.త్రినాధరావు, కె.వెంకట్రావు, ఎం.రంగనాథ్, కెవి.సత్యనారాయణ, వివిధ పాఠశాల నుంచి 700 మంది తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం పాఠశాల స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు పొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

# సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి

**ప్రజాశక్తి -తగరపువలస :** మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని మరింతగా పెంపొందించుకోవాలని విద్యార్థులకు అవంతి విద్యా సంస్థల చైర్మన్, మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. స్థానిక అవంతి ఇంజినీరింగ్ కళాశాలలో శుక్ర వారం ప్రారంభమైన 'జ్ఞాన్ 2 కె 24 టెక్ ఫెస్ట్' వేడుకలు శనివారం ముగిశాయి. ఈ సందర్భంగా ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ, యువతే ఈ దేశానికి సంపద అని నొక్కి చెప్పారు. పరిశోధనలపై మరింతగా దృష్టి సారించాలని విద్యార్థులకు సూచించారు. గౌరవ అతిథి డాక్టర్ బిఆర్.అంబేద్కర్ యూనివర్సిటీ పూర్వ వైస్ ఛాన్సలర్ డాక్టర్ కె.రాంజీ మాట్లాడుతూ, విద్యార్థుల్లో అంతర్లీనంగా ఉన్న మేధో సంపత్తిని వెలికి తీసేందుకు ఈ తరహా విద్యా , వైజ్ఞానిక ప్రదర్శనలు దోహద పడతాయన్నారు. జెఎన్‌టియు డైరెక్టర్ ఆఫ్ ఎవల్యూషన్ కె.బాబులు మాట్లాడుతూ, నైతిక విలువలు, అడ్వాన్స్డ్ టెక్నాలజీ పెంపొందించుకోవాలన్నారు. డబ్ల్యూఎన్ఎస్ కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ ఆర్‌ఎల్.నారాయణ మాట్లాడుతూ, విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని సూచించారు. తిరుపతి శ్రీ సిటీ సిఎస్ఇ ప్రొఫెసర్ డాక్టర్ డి.చంద్రమోహన్ మాట్లాడుతూ, ప్రతి అంశాన్నీ సానుకూల దృక్పథంతో చూడాలన్నారు. వివిధ పోటీల్లో గెలుపొందిన 340 మంది విద్యార్థులకు సుమారు రూ.2 లక్షల విలువైన బహుమతులు, ప్రశంసా పత్రాలను, జ్ఞాపికలను ముత్తంశెట్టి శ్రీనివాసరావు అందజేశారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ బి.మురళీకృష్ణ, డైరెక్టర్ ఎ.చంద్రశేఖర్, డీన్ డాక్టర్ గండి సత్యనారాయణ, అవంతి పాలిటెక్నిక్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇఎస్ఐ వైద్య కళాశాలను విశాఖలోనే ఏర్పాటుచేయాలి

**ప్రజాశక్తి-మాధవధార :** ఈఎస్ఐ వైద్య కళాశాలను విశాఖలోనే ఏర్పాటుచేయాలని పిసిసి ప్రధాన కార్యదర్శి మూల వెంకటరావు ఒక ప్రకటనలో డిమాండ్‌చేశారు. ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి 14 లక్షల మంది ఈఎస్ఐ సభ్యులు ఉంటే విశాఖలో కాకుండా అమరావతిలో వైద్యకళాశాల ఏర్పాటుకు ప్రభుత్వం సన్నాహాలు చేయడం భావ్యం కాదని పేర్కొన్నారు. 500 పడకలతో విశాఖ షీలానగర్‌లో ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణ జరుగుతున్న నేపథ్యంలో అక్కడే వైద్య కళాశాల ఏర్పాటు చేయాలని కోరారు. ఆసుపత్రి ఒక దగ్గర, వైద్య కళాశాల మరోచోట ఉంటే నాణ్యమైన వైద్యం, విద్య పొందలేరని తెలిపారు. ఈఎస్ఐ వైద్య కళాశాల విషయమై ముఖ్యమంత్రి పునరాలోచించాలని, ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల కోరిక నేరవేర్చాలని కోరారు.



అవార్డు అందుకుంటున్న శంకర్ ఫౌండేషన్ ప్రతినిధులు

## శంకర్ ఫౌండేషన్ విజనరీ ఇన్‌సైట్స్‌కు బహుమతి

**ప్రజాశక్తి- వేపగుంట :** శంకర్ ఫౌండేషన్ నెలవారీ న్యూస్ లెటర్ (ఆంగ్లం) 'విజనరి ఇన్ సైట్స్'కు రెండో బహుమతి లభించినట్లు సంస్థ డిప్యూటీ జనరల్ మేనేజర్ తెలిపారు. చత్తీస్‌ఘడ్‌లో జరిగిన ఆల్ ఇండియా పబ్లిక్ రిలేషన్స్ కాన్ఫరెన్స్‌లో అవార్డును ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి విజయశర్మ ద్వారా శంకర్ ఫౌండేషన్ ప్రతినిధులు అందుకున్నారు.

## సెయింట్ ఆన్స్‌లో సెమీ క్రిస్మస్

**ప్రజాశక్తి- ములగాడ :** స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాలలో శనివారం సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మల్కాపురం సెయింట్ జోసెఫ్స్ చర్చి ఫాదర్ ప్రదీప్ హాజరై మాట్లాడుతూ, ప్రపంచంలోని ప్రజలందరికీ సంతోషాన్ని, ఆనందాన్ని పంచేదే క్రిస్మస్ అని పేర్కొన్నారు. చరిత్రలో క్రీస్తుపూర్వం, క్రీస్తు శకం అని రెండుగా విభజించబడడానికి ఏసుక్రీస్తు జననం దోహదపడిందని తెలిపారు. హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ, క్రిస్మస్ శుభసమయంలో ప్రపంచ మానవాళి సేవను, త్యాగాన్ని అలవర్చుకోవాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ సిస్టర్ ప్రేమకుమారి మాట్లాడుతూ, సెయింట్ ఆన్స్ సంస్థలకు ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరిస్తున్న అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సెయింట్ ఆన్స్ హాస్పిటల్ పరిపాలనాధికారి సిస్టర్ బిన్సీ, సెయింట్ ఆన్స్ నర్సింగ్ స్కూల్ ప్రిన్సిపల్ సిస్టర్ జైస్ మేరీ, నవజ్యోతి మహిళా సంఘం డైరెక్టర్ సిస్టర్ సంగీత, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ విద్యాసాగర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సతీష్ తదితరులు పాల్గొన్నారు. కళాశాల విద్యార్థినులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి.

## విద్యుత్ సమస్యల పరిష్కారమే లక్ష్యం



వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న సిజిఆర్ఎఫ్ చైర్మన్

ప్రజాశక్తి-అనకాపల్లి : మండలంలోని కొత్తూరు విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద శనివారం విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. వేదిక చైర్‌పర్సన్, విశ్రాంత జిల్లా న్యాయమూర్తి డాక్టర్ బి సత్యనారాయణ పాల్గొని విద్యుత్ వినియోగదారుల అవగాహన కల్పించారు. విద్యుత్ పంపిణీ వ్యవస్థలో సేవా లోపాలను సత్వరం పరిష్కరించేందుకే సిజిఆర్ఎఫ్ పనిచేస్తుందన్నారు. సమస్యలు న్యాయస్థానం పరిశీలించి 60 రోజుల్లోగా పరిష్కారాన్ని చూపుతోందన్నారు.వినియోగదారులు 20 మంది పాల్గొని వారిలో ఏడుగురు కొత్త మీటర్ల కనెక్షన్ లో వోల్టేజీ సమస్యలు ఉన్నాయని ఫిర్యాదు చేశారన్నారు. కార్యక్రమంలో ఇఇ రామకృష్ణ, టెక్నికల్ సభ్యుడు మసిలామని, ఎఎఇ మధు, ఎఇఇలు, సిబ్బంది పాల్గొన్నారు.

## రేపు 'కిశోరి వికాసం'పై శిక్షణ

ప్రజాశక్తి- కశింకోట : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 23న సోమవారం 'కిశోరి వికాసం'పై శిక్షణ ఉంటుందని సిడిపిఒ ప్రభావతి తెలిపారు. ముఖ్యఅతిథిగా ఐసిడిఎస్ పిడి అనంతలక్ష్మి పాల్గొంటారని, శిక్షణలో హైస్కూల్ హెచ్ఎంలు, సచివాలయం పోలీస్, అంగన్వాడీ కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొంటారన్నారు.

## గవరల వన సమారాధన వాయిదా

ప్రజాశక్తి-అనకాపల్లి : వాతావరణం అనుకూలంగా లేని కారణంగా గవర సామాజిక వర్గం పిక్నిక్‌ను ఈనెల 22 ఆదివారం నుంచి ఈనెల 29వతేదీకి వాయిదా వేసినట్టు రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ల సురేంద్ర ఎన్టీఆర్ బెల్లం మార్కెట్ యార్డులో 29న జరిగే గవరల వనసమారాధనకు విచ్చేసి జయప్రదం చేయాలని కోరారు

## సినిమా షూటింగ్ సందడి

ప్రజాశక్తి -బుచ్చయ్యపేట : మండలంలోని చిన్న మల్లం, గోకవానిపాలెం పరిసర ప్రాంతాల్లో శనివారం సినిమా షూటింగ్ జరిగింది. సమీప గ్రామాల నుంచి ప్రజలు షూటింగ్‌ను చూడడానికి తరలివచ్చారు. ఎస్‌వికె సినిమాస్, కోమలి క్రియేషన్స్ సంయుక్త ఆధ్వర్యంలో 'వెంకట్రామయ్య గారి తాలూకా కేరాఫ్ సీతారాంపురం' సినిమా షూటింగ్ జరుగుతోంది. మల్లాంలోని దివ్యజ్ఞానుల కేంద్రం, పడమటమ్మ తల్లి గుడి, స్థానిక పూలతోటలు ప్రాంతాల్లో హీరో జయమ్మ పంచాయతీ ఫేం దినేష్, హీరోయిన్ దివిజ (ఈటీవీ ప్రభాకర్ కుమార్తె )లపై పలు సన్నివేశాలను చిత్ర కథా రచయిత, దర్శకుడు సతీష్ ఆవాల దర్శకత్వంలో చిత్రీకరిస్తున్నారు. .

## సాంకేతికతను అందిపుచ్చుకోవాలి



రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ విద్యార్థులు

ప్రజాశక్తి-అనకాపల్లి : వ్యవసాయ రంగంలో వస్తున్న సాంకేతికతను ఎప్పటికప్పుడు రైతులు అందిపుచ్చుకుని సద్వినియోగం చేసుకోవాలని మల్లారెడ్డి అగ్రి యూనివర్సిటీ విద్యార్థులు అన్నారు. శనివారం మండలంలోని దిబ్బపాలెం గ్రామంలో స్కూల్ ఆఫ్ అగ్రి సైన్సెస్ వ్యవసాయ విద్యార్థుల గ్రామీణకృషి అనుభవం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వర్షపునీటి ముంపునకు గురైన వరిచేలపై ఉప్పు ద్రావణం పిచికారి చేసి చూపించారు. కార్యక్రమంలో గ్రామస్తులు రైతులు పాల్గొన్నారు.

# అల్పపీడన వర్షాలతో అపార నష్టం

**● పొలాల్లో నానుతున్న వరి పనలు ● అన్నదాతల కన్నీళ్లు**



నీటిలో మునిగిన వరి పనలు ఎత్తుతున్న రైతులు, కశింకోటలో పనల్లో మొలకలు

ప్రజాశక్తి - బుచ్చయ్యపేట: మూడు రోజులుగా కురిసిన వర్షాలకు మండలంలో చిన్నప్పన్నపాలెం, వడ్డాది, బంగారుమెట్ట, దిబ్బిడి, బుచ్చయ్యపేట, కేపీ అగ్రహారం, కొండపాలెం, గున్నెంపూడి సీతయ్యపేట తదితర గ్రామాల్లో వందలాది ఎకరాల్లో కోసి పొలాల్లో ఉన్న వరి పనలు నీట మునిగాయి. మూడు రోజులుగా నీటి ముంపులోనే ఉండడంతో పనల్లోని ధాన్యం మొలకెత్తడంతోపాటు రంగుమారి నాణ్యత చెడిపోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతేకాక వెన్ను తడిసి ఉండడంతో ముక్కలుగా విరిగి ధాన్యం పొలాల్లో రాలిపోతాయని ఆవేదన చెందుతున్నారు. పంటనష్టాలపై అధికారులు అంచనాలు వేసి, ప్రభుత్వపరంగా పరిహారమిచ్చి ఆదుకునే చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

**రావికమతం:** బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావం కారణంగా మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షానికి మండలంలోని వరి పంటలు తడిసి ముద్దవుతున్నాయి. పంటను కాపాడుకునేందుకు పలు రకాల ప్రయత్నాలు రైతులు చేస్తున్నప్పటికీ ప్రయోజనం లేదు. చినపాచిల, కోమిర, కవగుంట, మేడివాడ, మొట్టవానిపాలెం, గుడ్డిప, తట్టబంద, తోటకూర పాలెం, పొన్నవోలు తదితర గ్రామాల్లో కోసిన వరి పంట పొలంలోనే ఉండిపోవడంతో పూర్తిగా తడిసి ముద్దయింది. రైతులు ఆందోళనకు గురవుతున్నా రు. ఆరుగాలం పండిన పంట ఒక్కసారిగా నీట మనగడంతో సంవత్సరకాలం జీవన ఉపాధి కోల్పోయామని బాధితులు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరి పంట కోసేముందు రైతులు పొలాల్లో మినుము, పెసర, బొబ్బర, నువ్వులు, చిరుధాన్యాలు పొలంలో చల్లుకు న్నారు. ఇవి వరి కోత కోసేటప్పుడు కాళ్లతో తొక్కడంతో మొక్కలు అధికంగా వస్తాయని రైతులు ఆశాభావంతో పప్పు దినుసులు కూడా వేసుకున్నారు. అవి కూడా నీట మునగడంతో మొలక రావడానికి అవకాశం లేదని, నీటిలో పప్పు దినుసులు మురిగిపోతాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి నష్టపరిహారాన్ని ఇవ్వాలని రైతులు కోరుతున్నారు.

**కశింకోట :** అల్పపీడన వర్షాల ప్రభావంతో మండలంలో వరి, చెరకు పంటలకు తీవ్రనష్టం వాటిల్లిందని రైతులు ఆవేదన చెందుతున్నారు. కశింకోట, అచ్చర్ల, వెదురు పర్తి, అడ్డాము, గొబ్బురు, సోమవరం, ఏనుగు తుని, జె. తుని, చింతల పాలెం, జీ. భీమవరం, ఎఎస్. పేట గ్రామాల్లో పంటలకు తీరని నష్టం జరిగిందని రైతుల అంటున్నారు.

# ఘనంగా ఆహ్వాన నాటకోత్సవాలు



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎమ్మెల్యే రామకృష్ణ

ప్రజాశక్తి- అనకాపల్లి : స్థానిక జర్నలిస్ట్ కొణతాల వెంకట నారాయణమ్మ కళా ప్రాంగణంలో శనివారం ఉభయ తెలుగు రాష్ట్రాల ఆహ్వాన నాటకోత్సవాలు ఘనంగా ప్రారంభమ్యాయి. అనకాపల్లి జార్జి క్లబ్, హైదరాబాద్ కళా విపంచి, హైదరాబాద్ తెలుగు డ్రామా సంయుక్త ఆధ్వర్యంలో మూడు రోజులు పాటు జరిగే నాటకోత్సవాలను స్థానిక ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో హైదరాబాద్ కళాకారులు సుబ్బరాయ శర్మ, సింహప్రసాద్, జార్జి క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు బిఎస్ ఎం కె జోగి నాయుడు, కాశి విశ్వనాథ్ మాస్టారు, కోశాధికారి విల్లూరి చంద్రశేఖర్, ఆర్గనైజర్ కెఎం నాయుడు పాల్గొన్నారు. శనివారం హైదరాబాద్ మహతి క్రియేషన్స్, సింహ ప్రసాద్ రచన, యు సుబ్బరాయ శర్మ దర్శకత్వంలో ఉక్కు సంకెళ్ల నాటిక ప్రదర్శించారు.

# విశిష్ట గుర్తింపు కార్డుతో రైతులకు ప్రభుత్వ పథకాలు




మాట్లాడుతున్న వ్యవసాయ శాఖ జెడి మోహనరావు

ప్రజాశక్తి -అనకాపల్లి: రైతులకు ఇచ్చే విశిష్ట గుర్తింపు కార్డుతో ప్రభుత్వ పథకాలు అందజేస్తారని వ్యవసాయశాఖ జిల్లా జాయింట్ డైరెక్టర్ బమ్మిడి .మోహనరావు అన్నారు. శనివారం స్థానిక జిల్లా వ్యవసాయ కార్యాలయంలో వ్యవసాయ శాఖ, వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆత్మ సౌజన్యంతో మండల వ్యవసాయ అధికారులకు, గ్రామ వ్యవసాయ సహాయకులకు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యవసాయశాఖ డిజిటలీకరణలో భాగంగా రైతులకు ఆధార్ తరహా విశిష్ట గుర్తింపు సంఖ్యను ఇస్తామని తెలిపారు. ఈ విశిష్ట గుర్తింపు సంఖ్యతో వ్యవసాయ రంగంలో ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవచ్చన్నారు. ఈ ఐడీ ద్వారా రైతులు తాము పండించిన పంటలను కనీస మద్దతు ధరకు అమ్ముకోవడానికి, కిసాన్ క్రెడిట్ కార్డులను ఉపయోగించుకోవచ్చుని వివరించారు.ప్రస్తుత ప్రభుత్వ వద్ద ఉన్న డేటా వ్యవసాయ భూములు, రాష్ట్రాలు అందించిన పంట వివరాలకే పరిమితమైందని, అయితే వ్యక్తిగత రైతుల వారీగా సమాచారం లేదని అన్నారు. కొత్త రిజిస్ట్రీ ఈ అంతరాన్ని తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకుందని వివరించారు. విద్యావంతులైన రైతులు, శాస్త్రవేత్తలు, వ్యవసాయ సంస్థలు ఈ నమోదు ప్రక్రియ గురించి అవగాహన కల్పించాలని, వారి భాగస్వామ్యాన్ని ప్రోత్సహించాలనికోరారు. రిజిస్ట్రేషన్ డ్రైవ్ కోసం దేశవ్యాప్తంగా క్యాంపులు నిర్వహించనున్నారు. వ్యవసాయ రంగానికి కిసాన్ ఎఐ చాట్‌బాక్స్ వ్యవస్థ సహా పలు సాంకేతికతలను జోడించేందుకు కేంద్రం ప్రయత్నిస్తోందని అధికారులు వెల్లడించారు. ఈ డిజిటల్ సేవల మెరుగుదలకు రైతుల మద్దతు అవసరమన్నారుకార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం, రైతు శిక్షణ కేంద్రం వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీధర్, వ్యవసాయ భూ సంరక్షణ మురళి, అనకాపల్లి, మునగపాక, కొంకోట, పరవాడ, సబ్బవరం మండల వ్యవసాయ అధికారులు, ఆత్మ వ్యవసాయ విస్తీర్ణ అధికారులు, ఎంపీఈవోలు, గ్రామ వ్యవసాయ, ఉద్యానవన సహాయకులు పాల్గొన్నారు.

## 23న టెన్త్ విద్యార్థులకు టాలెంట్ టెస్ట్

ప్రజాశక్తి- చోడవరం : ఉషోదయ విద్యాసంస్థల ఆధ్వర్యంలో జె.రమణాజీ ఛారిటబుల్ ట్రస్ట్ సౌజన్యంతో మాడుగుల, చోడవరం నియోజకవర్గాల్లోని 61 పాఠశాలల టెన్త్ విద్యార్థులకు ఈనెల 23న టాలెంట్ టెస్ట్ నిర్వహించనున్నట్లు ఉషోదయ విద్యాసంస్థల చైర్మన్ జె రమణాజీ తెలిపారు. గణితం, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టులలో 100 మార్కులకు ఆబ్జెక్టివ్ పద్ధతిలో ప్రతిభ పరీక్ష నిర్వహిస్తున్నామన్నారు. పరీక్షలో ప్రతిపాఠశాల నుంచి మొదటి మూడుస్థానాల్లో నిలిచిన వారికి మెమొంటోలతోపాటు పాల్గొన్న వారికి పార్టిసిపేషన్ సర్టిఫికెట్లను ఇస్తామన్నారు.ఓవరాల్‌గా ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురికి ఈ నెల 30న ఖర్గపూర్ ఐఐటి ప్రొఫెసర్ జిపి.రాజశేఖర్ ద్వారా ప్రతిభా పురస్కారాలు అందిస్తామన్నారు. అలాగే ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులుగా వరుసగా రూ.పదివేలు, రూ.7,500, రూ. ఐదు వేలు నగదు ప్రోత్సాహకాలను అందజేస్తామన్నారు. ఈసందర్భంగా 'గ్రామీణ విద్యార్థులు- ఉన్నత విద్యా అవకాశాలు' అనే అంశంపై సెమినార్ ఉంటుందన్నారు. గ్రామీణ విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీసి ప్రోత్సహించాలనే లక్ష్యంతో టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.

## ఎంఇఒ దివాకర్‌కు అభినందన



ఎంఇఒను అభినందిస్తున్న యుటిఎఫ్ నేతలు, ఉపాధ్యాయులు

ప్రజాశక్తి-అనకాపల్లి : అనకాపల్లి మండల ఎంఇఒ-1గా నూతనంగా నియమితులైన ఎం. దివాకర్‌ను స్థానిక మండల యుటిఎఫ్ నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు రొంగలి అక్కునాయుడు మాట్లాడుతూ ఎంఇఒ1 గా దివాకర్ అనకాపల్లి మండలానికి నియమితులవడం సంతోషంగా ఉందన్నారు. సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కోరారు. దివాకర్ స్పందిస్తూ ఉపాధ్యాయుల సమస్యలను తమ దృష్టికి తెస్తే తక్షణమే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మాకిరెడ్డి రాజునాయుడు, యుటిఎఫ్ మండల అధ్యక్షులు మామిడి బాబురావు, మండల ప్రధాన కార్యదర్శి నాతవరపు సతీష్, మండల నేతలు బండారు రవీంద్ర పాత్రుడు, రెడ్డి అర్జున్, కిషోర్, డేవిడ్‌రాజు, సన్యాసినాయుడు, కృష్ణకిషోర్, నిరోషా పాల్గొన్నారు.

## డైట్ కళాశాలలో ధ్యాన దినోత్సవం

ప్రజాశక్తి- అనకాపల్లి : స్థానిక డైట్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ధ్యానానికి సంబంధించి శారీరక, మానసిక ఆరోగ్యంపై అవగాహన పెంచే ప్రత్యేక దినంగా జరుపుకున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. వైకుంఠరావు ధ్యానం ప్రాముఖ్యతను వివరించారు. ధ్యానం మానసిక ప్రశాంతత, శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరచడమే కాకుండా, భావోద్వేగ నియంత్రణ, నైపుణ్య పరిధిని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ధ్యానాన్ని రోజువారీ జీవితంలో భాగస్వామ్యం చేస్తే, అది ఆలోచనాశక్తిని శుద్ధి చేయడంలో, సంతులనాన్ని కలిగించడంలో, సజనాత్మకతను మెరుగుపరచడంలో సహాయపడు తుందన్నారు. .యోగా ధ్యాన గురువు ఎం.లీల ధ్యానంతో మానసిక ప్రశాంతతను ఎలా సాధించాలో వివరించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కె. మోహనరావు, కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యంపై ఆరా



సంపద కేంద్రం పరిశీలిస్తున్న ప్రత్యేకాధికారి

ప్రజాశక్తి- బుచ్చయ్యపేట : మండల కేంద్రంలో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని మండల ప్రత్యేకాధికారి గోపాల్, ఎంపిడిఒ విజయలక్ష్మి శనివారం సందర్శించారు. గ్రామంలో పారిశుద్ధ్యం పై ఆరా తీశారు. చెత్త సంపద కేంద్రాన్ని అందుబాటులోని తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ సుంకర లక్ష్మి, ఇఒ ఎంవిఎస్.లోవరాజు పాల్గొన్నారు.

## విశ్రాంత రెవెన్యూ ఉద్యోగి మృతి


బుద్ధ జగ్గ అప్పారావు (ఫైల్‌ఫోటో)

**ప్రజాశక్తి- అనకాపల్లి** : అనకాపల్లి పట్టణానికి చెంది, రెవెన్యూశాఖలో వివిధ హోదాల్లో పనిచేసిన బుద్ధ జగ్గఅప్పారావు శనివారం తెల్లవారుజామున మృతి చెందారు. జూనియర్ అసిస్టెంట్‌గా విధుల్లో చేరి డిప్యూటీ తాసిల్దార్ వరకు వివిధ హోదాల్లో పనిచేశారు. కశింకోట మండల ఇన్‌ఛార్జి తహశీల్దార్‌గా వ్యవహరించారు. కోటవురట్ల, పరవాడ, కశింకోట, అనకాపల్లి తదితర మండలాల్లో పనిచేసి ఉత్తమ ఉద్యోగిగా పేరు తెచ్చుకున్నారు. పలు పర్యాయాలు ఉత్తమ ఉద్యోగ అవార్డులు పొందారు. ప్రముఖ రాజకీయ నాయకులు ఎస్ఆర్ఎఎస్ అప్పలనాయుడు, బాటమ్ శ్రీరామ్మూర్తి, ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ తదితర నాయకుల నుంచి ప్రశంసలు కూడా అందుకున్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా, ఆరోపణలకు తావులేకుండా సేవలు అందించి మన్ననలు పొందారు. ఉద్యోగ విరమణ సమయానికి సొంత ఇల్లు కూడా నిర్మించుకోలేకపోయారు. జగ్గప్పారావు మృతికి అనకాపల్లితోపాటు ఆయా మండలాల నుంచి పలువురు సంతాపం ప్రకటించారు. జగ్గ అప్పారావుకు ముగ్గురు పిల్లలు. అనకాపల్లి పట్టణంలో ప్రముఖ హోమియో వైద్యుడు బుద్ధ శశిధర్, సంఘ సేవకుడు బుద్ధ చక్రధర్ ఇతని కుమారులే.

## ఎల్‌బి అగ్రహారం సర్పంచ్ అకాల మరణం


శ్రీనివాసరావు(ఫైల్‌ఫో

**ప్రజాశక్తి -వడ్డాది** : బుచ్చయ్యపేట మండలం లింగ భూపాలపురం అగ్రహారం గ్రామ సర్పంచ్ తమరాన శ్రీనివాసరావు శనివారం మృతి చెందారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన తన స్వగృహంలో తుది శ్వాస విడిచారు. మూడున్నరేళ్ల క్రితం జరిగిన ఎన్నికల్లో వైసిపి మద్దతుతో సర్పంచ్‌గా గెలిచి, గ్రామాభివృద్ధికి కషి చేశారు. ఆయన మృతికి పలువురు వైసిపి, కూటమి నేతలు సంతాపాన్ని తెలిపారు.

## నీటి శుద్ధి యంత్రం వితరణ

**ప్రజాశక్తి -మునగపాక:** మండలంలోని కుమారపురం పాఠశాల విద్యార్థుల సౌకర్యార్థం అదే గ్రామానికి చెందిన దాసుపాత్రుని ఈశ్వరరావు, సునీత దంపతులు వాటర్ ప్యూరిఫైయర్‌ను వితరణగా అందజేశారు. తమ కుమారుడు సాయి ప్రణీత్ మొదటి వర్ధంతి సందర్భంగా రూ. 11 వేలు విలువచేసే వాటర్ ప్యూరిఫైయర్‌ను హెచ్ఎం కె.ఆదినారాయణ, సిఆర్ఎంటి కర్రి లక్ష్మీనారాయణలకు శనివారం అందజేశారు. అనంతరం పాఠశాలలోని విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో దాసుపాత్రుని మధుబాబు, అరిసెంగల వరహాలు, స్కూల్ కమిటీ చైర్మన్ కంచి ప్రసాదు పాల్గొన్నారు.

## సమన్వయంతో పనిచేస్తే అభివృద్ధి

**ప్రజాశక్తి - కశింకోట** : అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు సమన్వయంతో, పరస్పర సహకారంతో పనిచేస్తే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని మండల ప్రత్యేకాధికారి వి. లక్ష్మి సుభాషిణి అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యలయంలో మండల స్థాయి కోఆర్డినేషన్ కమిటీ సమావేశంలో మండలంలో వివిధ పనుల పురోగతిపై ఆరా తీశారు. సమస్యల పరిష్కారంపై చర్చించి, సూచనలు చేశారు. కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాసరావు, ఎంపిడిఒ వివి.రవి కుమార్, ఇఒపిఆర్‌డి వెంకటలక్ష్మి, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## పైపులైన్ పనులు ప్రారంభం

**ప్రజాశక్తి - కశింకోట:** మండలంలో పరవాడపాలెం గ్రామంలో శనివారం జల్‌జీవన్ మిషన్ పథకం ద్వారా ఇంటింటికీ కుళాయిల ద్వారా తాగునీటి సరఫరాకు పైపులైన్ నిర్మాణ పనులను శనివారం గ్రామసర్పంచ్ బలిజి మంగ ముసిలినాయుడు ప్రారంభించారు. ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ చొరవతో తమ గ్రామానికి జలజీవన్ మిషన్ ద్వారా తాగునీటి పథకానికి నిధులు మంజూరయ్యాయన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు ఉగ్గిని రమణమూర్తి, పంచాయతీ వార్డు సభ్యులు పాల్గొన్నారు

# 'రైవాడ' ప్రాజెక్టు కమిటీ ఎన్నిక ఏకగ్రీవం


పాత్రునాయుడును అభినందిస్తున్న కూటమి నేతలు

**ప్రజాశక్తి- దేవరాపల్లి** : రైవాడ రిజర్వాయర్ (వారాడ నారాయణమూర్తి జలాశయం) ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎన్నికశనివారం స్థానిక రైవాడ అతిథి గహంలో ఏకగ్రీవంగా జరిగింది. జిల్లా కలెక్టర్ ఇచ్చిన ఎన్నికల నోటిఫికేషన్ ప్రకారం ఎన్నికల అధికారి వై. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికలో రైవాడ రిజర్వాయర్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్‌గా పోతల పాత్రునాయుడు, వైస్ చైర్మన్‌గా బొడ్డు ఉమాదేవిని సాగునీటి సంఘాల సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వారికి లో జలాశయం డిఇఇ ఆర్.సత్యంనాయుడు, ఎఇఇలు నందకిషోర్, నాగేంద్ర తదితరులు సమక్షంలో ఎన్నికైనట్లు ధ్రువీకరణ పత్రాలను అందజేశారు.
ఈ సందర్భంగా జలాశయం చైర్మన్ పోతల పాత్రునాయుడు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయం మేరకు సాగునీటి సంఘాల సభ్యులు సహకారంతో రైవాడ రిజర్వాయర్ అభివృద్ధికి, శివారు ఆయకట్టు వరకు సాగునీరు ఇవ్వడానికి కృషి చేస్తామన్నారు. ఎన్నికలకు సహకరించిన ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, ఎంపి సీఎం రమేష్, మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, వెలమ కార్పొరేషన్ చైర్మన్ పివిజి కుమార్, పార్టీ నాయకులు పైలా ప్రసాద్, మాజీ ఎంపిపి కిలపర్తి భాస్కరరావు, మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు చిటిమిరెడ్డి సూర్యనారాయణ, శరఖాన సూర్యనారాయణ, మూడు మండలాల సాగునీటి సంఘాల చైర్మన్‌లకు పాత్రునాయుడు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి క్లస్టర్ ఇన్‌ఛార్జి దొగ్గ నాయుడుబాబు, గొర్రె గోవింద, రాయపు రెడ్డి ఈశ్వరరావు పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయి విడుదల చేయాలి

**ప్రజాశక్తి- అనకాపల్లి** : ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయి రూ.2100కోట్లు, వసతి దీవెన బకాయి రూ.1480 కోట్లు వెంటనే విడుదల చేయాలని కోరుతూ ఎఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో శనివారం నెహ్రూ చౌక్ జంక్షన్‌లో నిరసన ప్రదర్శన, మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు బి బాబ్జి మాట్లాడుతూ యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు జిఒ 77 రద్దు చేయాలన్నారు. గతేడాది 9.50లక్షల మంది డిగ్రీ, ఇంజినీరింగ్, పిజి విద్యార్థులకు సంబంధించి కేవలం ఒక క్వార్టర్ ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు రూ.708కోట్లు మాత్రమే విడుదల చేసి, మూడు త్రైమాసికాలకు సంబంధించి రూ.2100కోట్లు విడుదల చేయకపోవడంతో విద్యార్థులను పరీక్షలకు హాజరు కానివ్వకుండా ఆయా కాలేజీల యాజమాన్యాలు అడ్డుకుంటున్నాయన్నారు. ఫీజులు కట్టలేక సర్టిఫికెట్లు తీసుకోలేక పలువురు పేద విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు లత, హేమంత్ డిగ్రీ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## రోడ్డుపై జారిపడ్డ గ్రానైట్ బండ

**ప్రజాశక్తి- బుచ్చయ్యపేట** : కశింకోట, బంగారుమెట్ట రోడ్డులో పెద్దమదిన బస్‌స్టాప్ సమీపంలో శుక్రవారం రాత్రి భారీ గ్రానైట్ బండ లారీ నుంచి జారిపడి రోడ్డుపై పడింది. ఆ సమయంలో అక్కడ వాహనాలు, ప్రజలు లేకపోవడంతో పెద్దప్రమాదమే తప్పింది. ఈ మార్గంలో కొన్నాళ్లుగా భారీ గ్రానైట్ రాళ్లతో అధిక బరువు గల వాహనాలు రాకపోకలతో రోడ్లు పాడౌతున్నాయని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. ఈనేపథ్యంలో లారీ నుంచి బండ పడడంతో అక్కడ రోడ్డు పూర్తిగా ధ్వంసమైంది.


గ్రానైట్ రాయి పడడంతో ధ్వంసమైన రోడ్డు

## ఘనంగా గణిత దినోత్సవం


కశింకోటలో రామానుజన్‌కు నివాళులు

**ప్రజాశక్తి- సబ్బవరం** : స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతి, జాతీయ గణిత దినోత్సవాన్ని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి. సీతామాలక్ష్మి మాట్లాడుతూ నిత్యజీవితంలో గణితం ఆవశ్యకత, పోటీ పరీక్షల్లో గణితం ప్రాధాన్యతను వివరించారు. గణితశాస్త్ర విభాగాధిపతి ఎంవి.రామకృష్ణ మాట్లాడుతూ, శ్రీనివాస రామానుజన్ గురించి వివరించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ బి. శంకర్, తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ ఎస్.సత్య నారాయణ, వాణిజశాస్త్ర విభాగాధిపతి, ఎం .గోవిందరావు, బి. లక్ష్మి, అశోక్, వై.రాజేష్, డాక్టర్ గణేష్ లెక్కల పాల్గొన్నారు.

**కశింకోట** : మండలంలోని తాళ్ళపాలెం గాయత్రి పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీనివాస రామానుజన్‌కు నివాళులర్పించారు. విద్యార్థులు గణిత నమూనాల ప్రదర్శన ఆకట్టుకుంది. కార్యక్రమంలో కర్సపాండెంట్ బి. రామ్‌కుమార్, యాజమాన్య కమిటీ సభ్యులు ఐయనాల అప్పారావు, హెచ్ఎం వై. నగేష్, గణిత టీచర్లు ఎం.ధనుంజయరావు,పి.కలియసెల్వి పాల్గొన్నారు.

**కె.కోటపాడు:** గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ జయంతి, జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకుని రామానుజన్ చిత్రపటానికి అయ్యన్న విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఖాసిం, విద్యార్థులు, ఉపాధ్యాయులు పూలమాల వేసి నివాళులర్పించారు. అయ్యన్న విద్యాసంస్థల డైరెక్టర్ నూర్జహాన్, ప్రిన్సిపాల్ సుమతి, అధ్యాపకులు కె.సూర్య నారాయణ, సీమసిరి రమణ, హైమావతి, శిరీష పాల్గొన్నారు.

**నక్కపల్లి** : మండలంలోని పలు పాఠశాలలో శనివారం గణిత దినోత్సవాన్ని ఉపాధ్యాయులు ఘనంగాల నిర్వహించారు. ఎంఈఓ వేమగిరి నూకరాజు హాజరై గణిత శాస్త్రవేత్త శ్రీనివాస్ రామానుజం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. గణిత శాస్త్రానికి ఆయన చేసిన సేవలు, గణిత సిద్ధాంతాలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో పలువురు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సమస్యల పరిష్కారానికి సదస్సులు


కోటవురట్ల రెవెన్యూ సదస్సులో మాట్లాడుతున్న తహశీల్దార్ ప్రసాద్

**ప్రజాశక్తి - బుచ్చయ్య పేట** : మండలంలోని చింతపాక గ్రామపంచాయతీ వద్ద మండల తహసిల్దార్ ఎం లక్ష్మి ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన రెవెన్యూ సదస్సులో మండల ప్రత్యేక అధికారి గోపాల్, స్థానిక సర్పంచ్ గొలగాన శ్రీను, మాజీ ఉపసర్పంచ్ కొంగ శ్రీను పాల్గొన్నారు. ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.

**కె.కోటపాడు:** భూ సమస్యలపై రెవెన్యూ సదస్సులలో రైతులు దరఖాస్తు చేసుకోవాలని తహసిల్దార్ పి భాగ్యవతి కోరారు. మండలంలోని మర్రిపాలస గ్రామంలో శనివారం రెవెన్యూ సదస్సు జరిగింది. రైతుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. మండల సర్వేయర్ రామచంద్రమూర్తి, వీఆర్వో బండార్ నాయుడు, సర్వేయర్ భూమిరెడ్డి కాసు నాయుడు, మాజీ సర్పంచ్ కొటాన సూరిదేముడు, సర్పంచ్ అప్పలనరస పాల్గొన్నారు

**సబ్బవరం:** మండలంలోని నల్లరేగులపాలెం, నారపాడు రెవెన్యూ గ్రామాలలో శనివారం రెవిన్యూ సదస్సులు నిర్వహించారు. నల్లరేగులపాలెం, నారపాడులో నాలుగేసి అర్జీలు అందినట్లు స్థానిక భూ రీ సర్వే డిటి ఎం.గణపతిరావు తెలిపారు.కార్యక్రమంలో నల్లరేగుల పాలెం సర్పంచ్ పి లక్ష్మి రామకోటి అప్పారావు, ఎంపిటిసి రాపేటి అరుణ రాము, నారపాడు సర్పంచ్ మామిడి శంకరరావు, విఆర్ఒ అనంత్, మండల సర్వేయర్ ఎల్. అప్పారావు, వెలుగు సర్వేయర్ రాంబాబు పాల్గొన్నారు.

**కోటవురట్ల** : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సోలార్ విద్యుత్తు సౌకర్యాన్ని సద్వినియోగించుకోవాలని జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ ప్రసాద్ సూచించారు. శనివారం పందూరు గ్రామంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులో పాల్గొని రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణకు సౌర విద్యుత్తు సౌకర్యం ప్రస్తుత తరుణంలో ఎంతో అవసరమని, ప్రభుత్వం సబ్సిడీపై అందిస్తున్నందున ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలన్నారు. రెవెన్యూ అధికారులు నిర్వహించిన సదస్సులో 24 దరఖాస్తులు అందినట్లు తహసిల్దార్ తిరుమల బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జగదీష్, మాజీ సర్పంచ్ నారాయణరావు, టిడిపి నాయకులు భాస్కర్ రావు, వైసిపి నాయకులు వెంకట్ పాల్గొన్నారు.

**గొలుగొండ:**మండలంలోని పప్పుశెట్టిపాలెం పంచాయతీ జమ్మాదేవిపేటలో శనివారం రెవెన్యూ సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కొండబాబు మాట్లాడుతూ, ఆరు దరఖాస్తులు అందాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ సత్యనారాయణ, టిడిపి నాయకులు బెల్లం కొండలరావు, విఆర్ఓ అప్పారావు రైతులు పాల్గొన్నారు.

**తగరపువలస** : జివిఎంసి ఒకటో వార్డు పరిధి బాలాజీనగర్‌లో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. స్థానికంగా అంగన్వాడీ కేంద్రాలు, కల్యాణ మండపాలు, పార్కులు ఇతరత్రా ప్రజావసరాలకు అవసరమైన భూమిని సమీకరించాలని సదస్సులో అధికారులకు టిడిపి జిల్లా కార్యదర్శి పిట్ట సురేష్ విజ్ఞప్తి చేశారు. అన్యాక్రాంతమైన ప్రభుత్వ స్థలాలను గుర్తించి స్వాధీనం చేసుకోవాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టిన పాచిమెట్టలో స్థలాల కేటాయింపుపై సమగ్ర దర్యాప్తు చేపట్టాలని తహశీల్దార్ పి.రామారావును కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఒకటో జోన్ అధ్యక్షులు తమ్మిన సూరిబాబు, మాజీ కౌన్సిలర్ బడిగింటి నీలకంఠం, పార్టీ నాయకులు గరే చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

**పెందుర్తి** : జివిఎంసి 97వ వార్డు పరిధి చినముషిడివాడ ఇందిర ప్రియదర్శిని మండపంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు అదనపు జిల్లా కలెక్టర్, మండల తహశీల్దారు హాజరయ్యారు. ఈ సదస్సుకు సిపిఐ పెందుర్తి ఏరియా బృందం రెండు వినతులు అందజేసింది. సేనాపతి వసంత శంకరరావు కుటుంబ సభ్యుల భూ కబ్జాలను సదస్సు దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు ఆర్.శ్రీనివాస్, వై.రాంబాబు, ఎమ్.రాము ఎ.రమణ, దుర్గారావు, మిన్నారావు పాల్గొన్నారు.

**ఆనందపురం:** ఆనందపురం మండలం పందలపాక పంచాయతీలో డిప్యూటీ తహశీల్దార్ గోవిందరావు ఆధ్వర్యాన రెవెన్యూ సదస్సు నిర్వహించారు. భూ సమస్యలపై వినతులను ప్రజలు అందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పోతిన గోవిందరావు, గంటా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
ఆదివారం 22 డిసెంబర్ 2024



# ఘనంగా జగన్ జన్మదిన వేడుకలు



అనకాపల్లిలో కేక్ కట్ చేస్తున్న వైసిపి నేతలు

**ప్రజాశక్తి -నక్కపల్లి:** మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా నక్కపల్లిలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. పార్టీ మండల శాఖ అధ్యక్షులు శీరం నరసింహమూర్తి ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు.స్థానిక సిహెచ్‌సిలో రోగులకు రొట్టె,పండ్లు పంపిణీ చేశారు.

**రావికమతం:** జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల కేంద్రం పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు ముక్క మహాలక్ష్మి నాయుడు, మండల కన్వీనర్ జగ్గారావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. ఆరు నెలల పరిపాలన కాలంలోనే ప్రభుత్వంపై విపరీతమైన వ్యతిరేకత కనిపిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పైలరాజు, కోసిరెడ్డి ప్రసాదు పాల్గొన్నారు.

**నర్సీపట్నం టౌన్:**జగన్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, గొలుగొండ జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు, ఎఎంసి మాజీ చైర్మన్ రుత్తల సర్వం, వైసీపీ నాయకులు రుత్తల యర్రాపాత్రుడు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింతకాయల సన్యాసిపాత్రుడు, వైసీపీ మహిళా విభాగం నాయకులు బయపురెడ్డి గణమ్మ, లోకవరపు శారదా, గంటా లలిత, చోటి, అయ్యరక కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ కర్రి

**మాడుగుల:**జగన్ మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఎంపీపీ రాజారామ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మాజీ ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు హాజరై సెంటాన్స్ వృద్ధాశ్రమం, ప్రభుత్వ ఆసుపత్రిలో వృద్ధులకు, రోగులకు పాలు, పళ్ళు పంపిణీ చేసారు. అనంతరం ఘాట్ రోడ్ జంక్షన్ లో కేక్ కట్ చేసి అభిమానులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కిముడు రమణమ్మ, మాజీ ఎంపీపీ రామధర్మజ, సర్పంచ్ ఎడ్ల కళావతి,శ్రీనాథ్ శ్రీనివాసరావు, బొమ్మ శెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

**కోటవురట్ల:**మండల కేంద్రంలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం మండల పార్టీ అధ్యక్షులు కిల్లాడ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ డివి సూర్యనారాయణరాజు, నాయకులు పాల్గొన్నారు.

**గొలుగొండ:** ఏఎల్ పురంలో మాజీ సీఎం జగన్ పుట్టిన రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 50 మందికి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గజ్జలపు మణికుమారి, మాజీ నర్సీపట్నం ఏఎంసి చైర్మన్ చిటికెల భాస్కర్‌నాయుడు, ఎంపీటీసీలు చింతల బుల్లి ప్రసాద్, మామిడి కృష్ణ, చిటికెల ప్రకాష్, పెదపూడి శివ పాల్గొన్నారు.

**అనకాపల్లి :** మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను రింగురోడ్డులోని పార్టీ కార్యాలయంలో వైసిపి నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. భారీ కేక్ కట్ చేశారు. భరత్ కుమార్‌కు ఎంపీ డాక్టర్ సత్యవతి కేక్ తినిపించారు. రాష్ట్ర గవర కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ బొడ్డేడ శివ, కెఎం.నాయుడు ఆధ్వర్యంలో గవ రపాలెం ప్రసూతి ఆసుపత్రి, కసింకోట ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు రొట్టెలు పళ్ళు పంపిణీ చేశారు. నాయకులు దంతులూరి దిలీప్ కుమార్, మందపాటి జానీ, ఎంపిపి గొర్లి సూరిబాబు, పెద్దిశెట్టి గోవింద పాల్గొన్నారు.

**చోడవరం :** జగన్ జన్మదిన సందర్భంగా వైసిపి కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పళ్ళు ,రొట్టెలు పంపిణీ చేశారు. గాంధీగ్రామం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు అందించారు.

**సబ్బవరం:** మొగలిపురం గ్రామంలో పెందుర్తి నియోజకవర్గ వైసిపి నేత గండి రవికుమార్ స్వగృహంలో కేక్ కట్ చేసి, జగన్‌కుజన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. యువజన విభాగం అధ్యక్షులు యడ్ల నాయుడు, ఉప సర్పంచ్ సిరపరపు వాసు, ఐడి బాబు పాల్గొన్నారు. స్థానిక మూడు రోడ్ల జంక్షన్ లో ఎంపిపి బొకం సూర్యకుమారి రామునాయుడు, మండల పార్టీ అధ్యక్షులు కర్రి బాబు జగన్ జన్మదిన వేడుకలకు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ కేక్ కట్ చేశారు. జగన్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు గండి రవికుమార్, మాజీ ఎంపిపి సబ్బవరపు ముత్యాలనాయుడు, వనం అచ్చంనాయుడు, వైస్ ఎంపిపి చొక్కకుల గోవింద్, పాల్గొన్నారు.

**కశింకోట :** మండల ఉపాధ్యక్షులు పెంటకోట జ్యోతిశ్రీను ఆధ్వర్యంలో స్థానిక పిహెచ్‌సిలోనూ, అలాగే తాళ్ళపాలెం మాధవ నర్సింగ హోంలో రోగులకు రొట్టెలు, పండ్లను నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్‌కుమార్ పంపిణీ చేశారు. ఎంపిపి కలగ లక్ష్మి గున్నయ్య నాయడు, సర్పంచ్ మంత్రి జయ రజని, ఎంపిటిసిలు సతీష్, లగిశెట్టి భవానీగణేష్ పాల్గొన్నారు. మునగపాక: వైసిపి రాష్ట్ర కార్యదర్శి బొడ్డేడ ప్రసాద్ క్యాంప్ కార్యాలయంలో జగన్ జన్మదిన వేడుకలు నిర్వహిచారు. అచ్యుతాపురం మండలం కొండకర్ల ఇచ్ఛా ఫౌండేషన్ వికలాంగుల స్కూల్ పిల్లల కేక్ కట్ చేశారు. పిహెచ్‌సిలో రోగులకు పండ్లు, రొట్టెలను పంపిణీ చేశారు.

**వడ్డాది :** వడ్డాదిలో జడ్పిటిసి దొండా రాంబాబు, వైస్ ఎంపిపి దొండా లలితా నారాయణ మూర్తి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు. స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు.వడ్డాది కేజీబీవీ పాఠశాలలో ఈ ఏడాది టెన్త్ టాపర్లుగా నిలిచిన ముగ్గురు విద్యార్థినులకు రూ.3వేలు, రూ.1500లు,రూ.వెయ్యి చొప్పున నగదు పురస్కారం అందజేశారు.వైసిపి .మండల అధ్యక్షుడు అచ్చం నాయుడు, ఎంపిటిసి కోరుకొండ రమణ, విజయరామరాజుపేట సర్పంచ్ విజయ్ కుమార్ పాల్గొన్నారు.

**దేవరాపల్లి:** వైసిపిసీనియర్ నాయుకుడు వరదపురెడ్డి లలితానాయుడు నివాసంలో పార్టీ మండల అధ్యక్షుడు బూరె బాబురావు ఆధ్వర్యంలో జగన్ జన్మదిన వేడుకలు జరిగాయి. ఎంపిపి చింతల బుల్లిలక్ష్మీ, జెడ్‌పిటిసి కర్రి సత్యం, పార్టీ మండల అధ్యక్షుడు బూరె బాబురావు కేకు కట్‌చేశారు. . దేవరాపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు.

**జగన్ జన్మదిన వేడుకలు**

**ఆనందపురం :** మండలంలోని వేములవలస బిపి కల్లాలు రోడ్డులోని శుభశ్రీ ఫంక్షన్ హాల్ వద్ద మండల పార్టీ అధ్యక్షులు బంక సత్యం ఆధ్వర్యాన జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బంక సత్యం, కోరాడ వెంకటరావు, మజ్జి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

**వేపగుంట :** జివిఎంసి 52వ వార్డు పరిధి శాంతినగర్‌లోని క్యాంపు కార్యాలయంలో డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ ఆధ్వర్యాన కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో జియ్యాని విజయ్, గొంతిన రామకృష్ణ, చందనాల రాజు పాల్గొన్నారు.



నర్సీపట్నంలో రక్తదానం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే గణేష్



దుప్పట్లు ఇస్తున్న కార్పొరేటర్ కొండబాబు

**మధురవాడ :** జివిఎంసి 7వ వార్డు పరిధి మధురవాడ పిహెచ్‌సి వద్ద పార్టీ అధ్యక్షులు పోతిన శ్రీనివాసరావు ఆధ్వర్యాన జగన్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిళ్లా కృష్ణమూర్తిపాత్రుడు, కుడితి రామారావు, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

**పెందుర్తి:** జివిఎంసి 94వ వార్డు పరిధి అప్పలనర్సయ్య కాలనీలోని వైసిపి కార్యాలయంలో యతిరాజుల నాగేశ్వరరావు ఆధ్వర్యాన జగన్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. పేదలకు దుస్తులు, నిత్యావసర వస్తువులను ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు బుజ్జి, రామారావు, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

96వ వార్డు పరిధి ఎల్‌ఐసి కాలనీలో వైకాపా శరడం చిన్న అప్పలనాయుడు ఆధ్వర్యాన జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు.

**సీతమ్మధార :** జివిఎంసి 49వ వార్డు పరిధి పిఆర్ గార్డెన్స్ వానప్రస్థ వృద్ధాశ్రమంలో వృద్ధులకు ఉత్తర నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కెకె రాజు అన్నదానం చేశారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు అల్లు శంకరరావు, కె.అనిల్‌కుమార్‌రాజు, అంబటి శైలేష్ పాల్గొన్నారు.

46వ వార్డు పరిధి కైలాసపురం జంక్షన్ వద్ద డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్ ఆధ్వర్యాన కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో కెకె.రాజు, సేనాపతి అప్పారావు, అప్పలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నక్కవానిపాలెంలో కెకె.రాజు కేక్ కట్‌చేసి వృద్ధులకు పండ్లు, చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో చొక్కాకుల వెంకట్రావు, కటుమూరి సతీష్, బాణాల శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

**భీమునిపట్నం** : జివిఎంసి 4వ వార్డు కార్పొరేటర్ దౌలపల్లి కొండబాబు ఆధ్వర్యాన చేపలుప్పాడ వైసిపి కార్యాలయంలో పేద మహిళలకు దుప్పట్లు పంపిణీ చేశారు. పార్టీ నాయకులు అచ్చారావు, రాములప్పడు తదితరులు పాల్గొన్నారు. స్థానిక కాళ్లవీధిలో పేద మహిళలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బి.హరికిరణ్‌రెడ్డి, ఆర్.ప్రభాకర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు. స్థానిక గంట స్తంభం వద్ద కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టారు. పేద మహిళలకు దుప్పట్లు పంపిణీ చేశారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, రొట్టె అందజేశారు. కార్యక్రమంలో అల్లిపిల్లి నరసింగరావు, పిన్నింటి ఎర్రయ్యరెడ్డి, కె.రామసూరప్పడు పాల్గొన్నారు.

**ఆరిలోవ** : జివిఎంసి 11వ వార్డు పరిధి బాలాజీనగర్ వైసిపి కార్యాలయంలో గొలగాని శ్రీనివాసరావు ఆధ్వర్యాన కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో కె.మోహన్‌రావు, ఎం.చిన్నారావు, సూరిబాబు పాల్గొన్నారు.

**పద్మనాభం :** పద్మనాభం మండల కాంప్లెక్స్ సమీపంలోని వైసిపి కార్యాలయంలో జగన్మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించారు. 40 మంది యువకులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కె.రాంబాబు, కె.లక్ష్మణరావు పాల్గొన్నారు.

**విశాఖ కలెక్టరేట్ :** జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు దక్షిణ నియోజకవర్గంలోని పలు వార్డుల్లో జరిగాయి. వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వాసుపల్లి గణేష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై పేదలకు వస్త్రాలు, పండ్లు పంపిణీ చేశారు. పార్టీ నాయకులు జాన్ వెస్లీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అధికారి సమీక్ష

**ప్రజాశక్తి -నక్కపల్లి:**స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి ప్రసాద్ శనివారం మండల స్థాయి అధికారులతో రెవెన్యూ సమస్యలతో పాటు శాఖల వారిగా సమీక్షించారు. తహసిల్దార్ నరసింహంమూర్తి, ఎస్సై సన్నిబాబు, ఇంచార్జ్ ఈఓపిఆర్‌డి ఎం.శ్రీను, ఎంఈఓలు నరేష్, నూకరాజు, వెలుగు ఏపిఎం శ్రీనివాస్, హౌసింగ్ జగన్, ఉపాధి ఏపీఓ భాగ్యలత, అధికారులతో సమీక్ష నిర్వహించారు.



మాట్లాడుతున్న మండల ప్రత్యేక అధికారి ప్రసాద్



అభినందిస్తున్న పంచాయతీరాజ్ కమిషనర్

## సర్పంచ్, అధికారులకు అభినందనలు

**ప్రజాశక్తి -నక్కపల్లి:**మండలంలోని న్యాయంపూడి పంచాయతీకి సమృద్ధి నీటి సరఫరా విభాగంలో జాతీయ అవార్డు రావడంతో సర్పంచ్ రెడ్డి వరహాలు బాబు, ఎంపీడీవో సీతారామరాజు, డిపిఓ శిరీషారాణి, డిఎల్‌పిఓ మూర్తి, పంచాయతీ కార్యదర్శి నరసింహరాజు, సంబంధిత అధికారులను పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణ తేజ అభినందించారు. న్యాయంపూడి పంచాయతీకి జాతీయ స్థాయిలో మొదటి స్థానంలో దీన్ దయాల్ ఉపదయా పంచాయితీ సతత్ వికాస్ పురస్కార్ అవార్డు దక్కింది. ఈనెల 11న ఢిల్లీలో రాష్ట్రపతి పురస్కారాన్ని అందించారు. ఈ మేరకు శనివారం విశాఖపట్నంలో కృష్ణ తేజను సర్పంచ్, ఎంపీడీవో, డి ఎల్ పి ఓ, కార్యదర్శి మర్యాదపూర్వకంగా కలిశారు. ఢిల్లీలో అందుకున్న పురస్కారాన్ని, ప్రశంసా పత్రాన్ని ఆయనకు చూపించారు.



గోవింద్ ను సత్కరిస్తున్న వైసిపి నేతలు

## గోవింద్‌కు అభినందనలు

**ప్రజాశక్తి -నక్కపల్లి:**జిల్లా గ్రీవెన్స్ అధ్యక్షులుగా నియమితులైన సూరకాసుల గోవింద్‌ను వైసీపీ నేతలు ఘనంగా సత్కరించారు. అనకాపల్లి జిల్లా అనుబంధ విభాగాల జిల్లా అధ్యక్షుల నియామకంలో భాగంగా నక్కపల్లి మండలం మూలపర్ర గ్రామానికి చెందిన వైసీపీ నేత సూరకాసుల గోవిందును జిల్లా గ్రీవెన్స్ అధ్యక్షులుగా నియమించడం పట్ల కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్, వైసిపి నేత వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో శనివారం నక్కపల్లిలో పార్టీ కార్యాలయం వద్ద గోవింద్ ను జడ్పిటిసి సభ్యురాలు కాసులమ్మ, నాయకులు మణిరాజు, పాపారావు, తిరుపతిరావు తదితరులు శాలువాతో సత్కరించి, అభినందించారు.



సమస్యను పరిష్కరిస్తున్న కమిటీ సభ్యులు

## సమస్యల పరిష్కారానికి చర్యలు

**ప్రజాశక్తి -కోటవురట్ల:**దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి మండల్ లెవెల్ కోఆర్డినేషన్ కమిటీ ఏర్పాటు ద్వారా సమస్యలను పరిష్కరించుకునే వేదికను జిల్లా యంత్రాంగం ప్రవేశపెట్టినట్లు తహసిల్దారు తిరుమల బాబు శనివారం స్థానిక విలేకరులకు తెలిపారు. ఇందులో భాగంగా కమిటీ సభ్యులుగా తహసిల్దారు సహా,మండల ప్రత్యేక అధికారి ప్రసాదు, ఎంపీడీవో కాశీ విశ్వనాథరావు, స్థానిక ఎస్సై రమేష్ సభ్యులుగా ఉంటారని అన్నారు, ప్రధానంగా దీర్ఘకాలికంగా ఇబ్బందులు పడుతున్న వివిధ ఫిర్యాదుల తో పాటు పిజిఆర్ఎస్ లో వచ్చిన ఫిర్యాదులను గుర్తించి పరిష్కరించేందుకు జిల్లా యంత్రాంగం నడుం బిగించిందన్నారు. ఇందులో భాగంగా పందూరు గ్రామంలో ఒకటి, లింగాపురం గ్రామంలో సమస్యను పరిష్కరించాలని మండల కమిటీకి జిల్లా అధికారులు సూచించారు. దీంతో శనివారం పందూరు గ్రామంలో కోర్టులో ఎదుర్కొంటున్న భూ సమస్యను కమిటీ పరిష్కార దిశగా చర్యలు తీసుకుంది. ఇరు వర్గాలను సమన్వయ పరిచి చర్యలు చేపట్టారు.దాదాపు సమస్య పరిష్కార దిశగా వచ్చినట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

# సిపిఎం జిల్లా మహాసభ దృశ్యాలు

నర్సీపట్నంలో శనివారం ప్రారంభమైన సిపిఎం అనకాపల్లి జిల్లా మహాసభ ఉత్సాహంగా, ఉత్తేజంగా సాగింది. కళాకారుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పట్టణంలో భారీ ర్యాలీ, బహిరంగ సభ నిర్వహించారు. పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు.



సీతారాం ఏచూరికి నివాళి అర్పిస్తున్న నాయకులు



ఉద్యమ జ్యోతితో వెంకటేశ్వరరావు, తదితరులు



కళాకారులతో కలిసి చిందేస్తున్న లోకనాథం



సభకు భారీగా తరలివచ్చిన సిపిఎం నాయకులు, ప్రజలు



విద్యుత్ భారాలను తెలుపుతూ ప్రదర్శన



నృత్యం చేస్తున్న మహిళలు



రోడ్డుపై నిరసన చేపడుతున్న సిపిఎం నేతలు

## రోడ్డు బాగు చేయాలని రాస్తారోకో

**ప్రజాశక్తి-రోలుగుంట:**రోలుగుంట పోలీస్ స్టేషన్ నుండి మెయిన్ రోడ్డు జంక్షన్ వరకు భారీగా గోతులు పెరిగిపోయాయని, వెంటనే ఈ రోడ్డును బాగు చేయాలని సిపిఎం నాయకులు శనివారం రాస్తారోకో నిర్వహించారు. సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు కే.గోవిందరావు మాట్లాడుతూ, ఈ రోడ్డులో ప్రయాణించిన వారు నెల రోజుల్లో 9 మందికి పైగా గాయాల పాలయ్యారన్నారు. స్థానిక శాసనసభ్యులు శాసనసభలో ప్రస్తావించినా ఆర్అండ్బి అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్టుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. రోడ్డు బాగోలేక ఆర్టీసీ బస్సులను కుదించేస్తున్నారని చెప్పారు. తక్షణమే రోడ్డును బాగు చేయాలని లేకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దేవుడు నాయుడు, గిరిజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి వాసు తదితరులు పాల్గొన్నారు.

## దుప్పట్ల పంపిణీ

**ప్రజాశక్తి-గొలుగొండ:**గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు సీతకండి గ్రామంలో పురిళ్లలో ఉంటున్న గ్రామస్తులకు బిజెపి గొలుగొండ మండల అధ్యక్షుడు చందక గౌరినాయుడు దుప్పట్లు పంపిణి చేసారు. అనంతరం మైదాన ప్రాంత గిరిజనుల సమస్యలను స్పీకర్ అయ్యన్నపాత్రుడు, ఎంపీ సీఎం రమేష్ ల దృష్టికి తీసుకువెళ్తానని గ్రామస్తులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి రమణయాదవ్ పాల్గొన్నారు.



దుప్పట్లు ఇస్తున్న నేతలు

## అమిత్ షా రాజీనామా చేయాలి

### కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ కొండలరావు

**ప్రజాశక్తి- మాడుగుల:**పార్లమెంట్ సాక్షిగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై కేంద్రమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు సరికాదని మాడుగుల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ పడాల కొండలరావు అన్నారు.శనివారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అణగారిన వర్గాల ఆశాజ్యోతి బాబా సాహెబ్ అంబేద్కర్ని అవమానించి మాట్లాడడం సమంజసం కాదని పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రతి గడపలో బాబాసాహెబ్ అంబేద్కర్ ఫోటో ఉంటుందని వారి మనోభావాలు దెబ్బతీసే విధంగా అమిత్ షా ప్రవర్తించడం దురదృష్టకర పరిణామం అన్నారు. పార్లమెంటులో భారతదేశానికి గొప్ప గ్రంథాన్ని అందించి రచయితను, బాధ్యతాయుతమైన పదవిలో ఉంటూ ఇష్టానుసారంగా తూలనాడటం సమంజసం కాదన్నారు. అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

## హెల్మెట్ ధరించాలి

**ప్రజాశక్తి-గొలుగొండ:**ద్విచక్ర వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని ఎస్సై పీ.రామారావు అన్నారు. శనివారం గొలుగొండ డీఆర్డీఏ ఆధ్వర్యంలో రహదారి భద్రతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, వాహనదా రులందరూ రహదారి భద్రత నియమాలు పాటించాలన్నారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపరాదని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ-2 మూర్తి, కార్యదర్శి నాగేంద్ర, ఈఓపిఆర్డి శ్రీనివాస్, ఏరియా కోఆర్డినేటర్ సత్యనారాయణ పాల్గొన్నారు.



ర్యాలీ చేస్తున్న అధికారులు

## రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి

**ప్రజాశక్తి-గొలుగొండ:**రెవెన్యూ సమస్యల పరిష్కారానికి మండల లెవెల్ అధికారులతో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లుగా తహశీల్దార్ పీ.శ్రీనివసరావు తెలిపారు. శనివారం గొలుగొండ మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ, స్థానిక ఎస్సై, ఎంపిడిఒ, మండల ప్రత్యేక అధికారి ప్రత్యేక బృందంగా ఏర్పడి భూ సమస్యలను తీర్చడానికి ప్రతి శనివారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ సదస్సులో రెండు భూ సమస్యలను అక్కడక్కడే పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్, స్థానిక ఎస్సై రామారావు, పరిపాలనాధికారి సత్యనారాయణ పాల్గొన్నారు.



సమస్యలు తెలుసుకుంటున్న అధికారులు

## పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

**ప్రజాశక్తి-కోటవురట్ల:**గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని మండల ప్రత్యేక అధికారి ప్రసాద్ సూచించారు. శనివారం ఆయన మండలంలో పలు గ్రామాలను సందర్శించి పారిశుధ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సచివాలయ అధికారులకు సూచించారు. మండల కేంద్రంలో సీతారామరాజు నగర్ వద్ద కాలువలు ఆక్రమణకు గురైన ప్రాంతాన్ని పరిశీలించారు. ఆక్రమణలు కారణంగా మురుగునీరు ప్రవహించక పోవడంతో స్థానికులు పడుతున్న ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు. సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కాశీ విశ్వనాథరావు, కార్యదర్శులు పాల్గొన్నారు.



పారిశుధ్య పనులు పరిశీలిస్తున్న ప్రసాద్

# జలాశయాల చైర్మన్, వైస్ చైర్మన్లు ఎన్నిక



సత్యనారాయణకు నియామక పత్రాన్ని ఇస్తున్న ఎన్నిక అధికారి

**ప్రజాశక్తి-నాతవరం:**తాండవ రిజర్వాయర్ చైర్మన్ ఎన్నికలు నర్సీపట్నం ఇరిగేషన్ కార్యాలయంలో శనివారం ఉదయం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎలక్షన్ ఆఫీసర్గా ఎ.ప్రేమ స్వరూపరాణి, అసిస్టెంట్ ఎలక్షన్ కమిషన్ ఆఫీసర్గా డీఈ అనురాధ వ్యవహరించారు.తాండవ చైర్మన్గా నాతవరం మండలానికి చెందిన కారక సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వైస్ చైర్మన్గా కోటనందూరు మండలానికి చెందిన జోగు బాబు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎలక్షన్ అధికారిణి ఆయేషా ప్రకటించారు. ఏకగ్రీవంగా ఎన్నికైన అభ్యర్థులను మున్సిపల్ కౌన్సిలర్ చింతకాయల రాజేష్ అభినందించారు.

**మాడుగుల:**తేన్నేటి విశ్వనాథం జలాశయం ప్రాజెక్ట్ (పెద్దేరు) కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక మాడుగుల మండల పరిషత్ కార్యాలయంలో శనివారం జరిగింది. పెద్దేరు రిజర్వాయర్ ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికల్లో చైర్మన్గా టిడిపి మండల అధ్యక్షులు అద్దేపల్లి జగ్గారావు, వైస్ చైర్మన్గా ఆర్లి గోవిందరాజులను సాగునీటి సంఘాల సభ్యులు ఎన్నికల అధికారిని సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. చైర్మన్, వైస్ చైర్మన్లకు ఎన్నికల అధికారిని నర్సీపట్నం ఆర్డీవో షేక్ అయుషా నియామక ధ్రువపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జలాశయం చైర్మన్ జగ్గారావు మాట్లాడుతూ,పెద్దేరు రిజర్వాయర్ అభివృద్ధికి కృషి చేస్తానని,చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించే విధంగా చర్యలు తీసుకోని రైతులకు అండగా ఉంటానని అన్నారు.ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, ఎంపీ సీఎం రమేష్, మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, వెలమ కార్పొరేషన్ చైర్మన్ పివిజి కుమార్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పుప్పాల అప్పలరాజు, నాయకులు ఉండూరు దేవుడు, నందారపు సన్యాసిరావు, బీసెట్టి శ్రీనివాసరావు, రంజిత్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

**రావికమతం:**రావికమతం మండలం గర్నికం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆర్లె నూకరాజు కుమారుడు ఆర్లె గోవింద్ను పెద్దేరు రిజర్వాయర్ వైస్ చైర్మన్గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆర్లే గోవిందు మాట్లాడుతూ, చోడవరం నియోజకవర్గ శాసనసభ్యులు కె ఎస్ ఎన్ ఎస్ రాజు, రావికమతం మండల పార్టీ అధ్యక్షులు రాజాన కొండనాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఉండూరు దేముడు పాల్గొన్నారు.



జగ్గారావు, గోవిందరాజులను సన్మానిస్తున్న నాయకులు

## పోటెత్తిన భక్తులు

**ప్రజాశక్తి -నక్కపల్లి:** ప్రాచీన పుణ్యక్షేత్రమైన ఉపమాక వెంకన్న ఆలయంలో శనివారం భక్తులు పోటెత్తారు. పలు ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా శ్రీదేవి భూదేవి సమేత శ్రీనివాసుని ఉత్సవమూర్తులను, గోదాదేవి అమ్మవారిని పల్లకిలో తిరువీధి నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు గొట్టుముక్కల ప్రసాద్ ఆచార్యులు, కృష్ణమాచార్యులు, శేషాచార్యులు గోపాలా చార్యులు పూజలు నిర్వహించారు.

## కొబ్బరి మొక్కలు నాటివేత

**ప్రజాశక్తి -రావికమతం:** ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన కొబ్బరి మొక్కలను తట్టబంద సర్పంచ్ గోకివాడ రమణ ఆధ్వర్యంలో చెరువు గట్లపై నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ఇదివరకు ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన కొబ్బరి మొక్కలను పంచాయతీ శివారు కసిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన చెరువు గట్టుపై మొక్కలు నాటడం జరిగిందన్నారు. శనివారం బలిజ పాలెం గ్రామానికి చెందిన బోడమాను చెరువు గట్టుపైన 200 కొబ్బరి మొక్కలను నాటడం జరిగిందని ఆయన తెలిపారు. మొక్కలను నాటడంతో గ్రామానికి ఒక ఆదాయ వనరుగా ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.